సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 9 జనవరి 2024 : పేజీలు 14

## మహిళల చూపు కాంగ్రెస్ వైపు : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత సాధ్యమని నమ్ముతున్నారని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్యామలమ్మ ఆధ్వర్యంలో తులసిరెడ్డి సమక్షంలో పలువురు మహిళలు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మహిళల రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ ఎంతో చేసిందన్నారు. బాలింతలు, గర్భవతులు, బాలబాలికల్లో పౌష్టికాహార లోపం నివారణ కోసం 1975లోనే అంగన్వాడీ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం డ్వాక్రా పథకాన్ని, పావలావడ్డీ, సున్నావడ్డీ, స్త్రీనిధి పథకాలను ప్రవేశపెట్టి మహిళలను మహారాణులుగా చేసిందన్నారు. స్థానిక మిగతా 2లో

### బద్వేలు లో సామాజిక సాధికార

## బస్సుయాత్ర విజయవంతం

-పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** బద్వేల్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన వైకాపా బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయింది బస్సు యాత్రలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీలు గోవింద్ రెడ్డి ఇసాక్, రమేష్ యాదవ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుకమ్మ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా భారీ ఎత్తున ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ముందుగా పట్టణంలోని ఎన్జీవో కాలనీ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోరుమామిళ్ల రోడ్డులో భారీ బహిరంగ సభ జరిగింది సభలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలుగుదేశం పార్టీపై పలు విమర్శలు ఆరోపణలు చేశారు సీఎం రమేష్ బీటెక్ రవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పలు ఆరోపణలు చేశారు. ప్రధానంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నరనరాల్లోనూ తెలుగుదేశం పార్టీ రక్తం ఉందని తెలిపారు పేరుకే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అని అయినా పూర్తిగా తెలుగుదేశం పార్టీకి దాసుడని ఆరోపించారు అలాగే సీఎం రమేష్ కూడా తెలుగుదేశం పార్టీ భక్తులని ఆరోపించారు యుగ పురుషుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిపై ఇప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిమినల్ కేసులు పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ఆరోపించారు ఈటీవీ టీవీ5 ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై ఆయన పలు ఆరోపణలు చేశారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, చంద్రబాబు నాయుడుకు అమ్ముడు పోయారని ఆరోపించారు. ఈనాడు అధిపతి రామోజీరావు హైదరాబాదులో 26 వేల ఎకరాలు ఆక్రమించి స్టూడియో నిర్మించుకున్నారని స్టూడియో నిర్మాణానికి అవినీతి సొమ్ము అని ఆయన ఆరోపించారు .తెలుగుదేశం పార్టీకి ఈనాడు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ టీవీ5 ఎప్పుడో అమ్ముడుపోయినట్లు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి బహిరంగంగా ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్యాకేజి స్టార్ అని ఆయన దుయ్యబట్టారు కాపులకు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఏ రోజైనా మంచి చేశారా వారి బాధలు పట్టించుకున్నారని ప్రశ్నించారు. మిగతా 2లో

# తోడుకో..అమ్ముకో...

### - ఇష్టానుసారంగ మట్టి, ఇసుకు అక్రమ రవాణా

### -చూసి చూడనట్లు రెవెన్యూ, మైన్స్ అధికారులు



**వీరబల్లి మేజర్ న్యూస్:**

అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు రానే వస్తున్నాయి. గత కొంతకాలంగా వీరబల్లికి చెందిన కొందరు ఇసుకను అక్రమ రవాణా గా పెట్టుకొని ఇతరులను నదిలోకి రానివ్వకుండా వారే అక్రమ రవాణా చేసుకుంటున్నట్లు భారీ విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా అందుకు సంబంధించిన మైన్స్, రెవిన్యూ అధికారులు కూడా తోడుకో.. పోసుకో.. అమ్ముకో.. అన్ననినాదం వారికే అప్పజెప్పేసినట్లు మండలంలోని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తాము ఎవరికి అనుమతి ఇవ్వలేదని ఇసుక మట్టి తమ గ్రామ పరిధిలో ఎక్కడికైనా అక్రమరవాణా జరిగితే తమ దృష్టికి తేవాలని ప్రజల వద్ద తెలుసుకొని చివరకు అక్రమంగా రవాణా చేసే వారికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు నిమ్మకుండి పోతున్నారన్న విమర్శలు భారీగానే వస్తున్నాయి. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వ పథకాల పేరట ప్రభుత్వ అధికారుల వద్ద ఇసుకకు అనుమతిని వారివద్ద నుంచి రాయించుకొని వాటినే ప్రతిసారి చూపిస్తూ తేదీలు మార్పుచేసుకుంటూ ఇసుకను తరలించడం జరుగుతుందని పలువురు చెప్పుకుంటున్నారు. అదేవిధంగా ఇసుకమట్టి అక్రమ రవాణా దారులకు అనుమతులు లేకుండా తోలుకోమని అధికారులు తెలుపుతూ ఎవరైనా విజిట్ కు వస్తే తమకు ఫోన్ చేసినప్పుడు మాత్రం నిలుపుమని చెప్పడం తర్వాత రాత్రి వేళల్లో యధావిధిగా ఇసుక మట్టి తరలించడం గత కొంతకాలంగా ఇతంతుసాగుతూనే ఉందని మండలప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా గత కొంతకాలంగా వర్షాలులేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఇప్పటికే అక్కడక్కడా బోర్లు అడగండి పోతున్నాయని ఇలా ఇసుక ఎత్తడం వలన చివరకు తాగునీటితో పాటు సాగునీరు కూడా ఇబ్బందికరంగానే ఉంటుందని ఆయా గ్రామాల్లోని రైతులు వాపోతున్నారు. ఇసుక మట్టి ఎక్కువగా వీరబల్లి, రాగిమాను దీన్నేపల్లి తాటిగుంట పల్లె, మట్లి తదితర ప్రాంతాల్లో ఎక్కువగా తరలి పోతున్నట్లు సమాచారం. అంతేకాకుండా రాత్రి వేళల్లో ఎక్కువగా అక్రమ రవాణా సాగుతున్నట్లు ఆప్రాంత ప్రజలు,రైతుల నుంచి అందిన సమాచారం. ఇప్పటికైనా జిల్లా మైన్స్ మరియు రెవెన్యూ అధికారులు గ్రామీణ స్థాయిలోని అధికారులపై తగు చర్యలు తీసుకున్నట్లయితే ఇసుక మట్టిని ఆక్రమ రవాణా నుండి అరికట్ట వచ్చునని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## నకిలీ బంగారు తాకట్టు కేసులో నిందితుల అరెస్టు



వివరాలు 2లో



వివరాలు 3లో

## వైకాపా పాలనలో చీకట్లో యువత భవిత సాగుతోంది

## అవినీతి చక్రవర్తులకు కాలం చెల్లింది



వివరాలు 4లో



## 24న చంద్రబాబు పీలేరుకు రాక

**పీలేరు మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లాపీలేరు ఈ నెల24న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీలేరుకు రానున్నారని, జరగనున్న భారీ బహిరంగ సభకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్థలం పరిశీలించారు.ఆయన పీలేరు పరిసర ప్రాంతం ఏ పిఐఐసి లేఅవుట్‌లో టీడీపీ శ్రేణులతో కలిసి స్థలం పరిశీలించారు.ఆ క్రమంలోనే హెలిఫ్యాడ్, వాహనాలు నిలుపుదల, రాకపోకలకు అంతరాయం కలుగకుండా స్థానికంగా ఉండే రైతుల్ని, టీడీపి శ్రేణుల్ని అడిగి తెలుసుకున్నారు.రెండు మూడు చోట్ల స్థల పరిశీలన చేసిన తర్వాత టీడీపీ కేంద్ర కార్యాలయంలో నుండి కమిటీ వస్తారని వారు పర్య వేక్షించిన తర్వాత బహిరంగ సభ ఎక్కడ జరపాలన్నది తదుపరి నిర్ణయిస్తామన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టిడిపికి దళిత సైన్యం మద్దతు

**-జాతీయ అధ్యక్షులు వి.ఎస్.ఆర్.శీలం**



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** మంగళగిరిలో దళిత సైన్యం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సమావేశం జాతీయ అధ్యక్షులు వి.యస్.ఆర్. శీలం నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. అయితే ఈసమావేశంలో ప్రధానంగా వై.సి.పి. ప్రభుత్వంలో దళితులకు జరిగిన అన్యాయాలు అక్రమాలుపైన అభివృద్ధిపైన జరుగుచున్న వైఫల్యాలపైన కూలంకషంగా చర్చించడం జరిగింది. మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని పరిగణలోనికి తీసుకొన్న జాతీయ అధ్యక్షులు వి.యస్.ఆర్. శీలం వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి దళితసైన్యం మద్దతును ప్రకటించారు. దళితులను నమ్మించి, దళితులను అభివృద్ధిపథంలో నడిపిస్తానని ఆయన చెప్పిన మాటలు నీటిమూటలు, దళితున్ని చంపి డోరు డెలివరీచేసి దళితమహిళలపైన అత్యాచారాలు చేసిన ఘనత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని,దళితుల అభివృద్ధికి ద్రోహదపడే దాదాపు 21 పథకాలను యస్.సి. సబ్లను నిధులను నిర్వీర్యం చేసిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కుతుంది. ఈనేపథ్యంలో వచ్చే ఎన్నికలలో వై.సి.పి. ప్రభుత్వాన్ని గద్దెదింపి తెలుగదేశం పార్టీని అధికారములోకి తెచ్చేదానికి అసంఘంటిత దీక్షతోనిర్విరామంగా కృషిచేస్తామని దళిత సైన్యం సంఘం జాతీయ మరియు రాష్ట్రస్థాయి కమిటీలు ఏకగ్రీవ తీర్మానాన్ని తెలియజేశారు.గౌరవ జాతీయ అధ్యక్షులు వాటిని ఆమోదించడం ఈ కార్యక్రమములో జాతీయ అధ్యక్షులు వి.యస్.ఆర్. శీలం, జాతీయ ప్రధాన కార్యదర్శి గాలిపోతుల సుదర్శన్, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ముదిగొండ పద్మాంజలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుక్కిపాటి సత్యనారాయణ, ఎ.పి.రాష్ట్ర ఇన్చార్జి బెజ్జం కిషోర్, ఎ.పి.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోటకట్ల ఆశీర్వాదంల ఎ.పి.రాష్ట్ర మమహిళా కార్యదర్శి అజ్ఞాసమ్మ, ఎ.పి. రాష్ట్ర మహిళా వర్కింగు ప్రసిడెంటు నాగులారపు వరుణ కుమారి, ఆంధ్ర ప్రదేశ్లోని అన్ని జిల్లాలోని జిల్లా అధ్యక్షులు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**వీరాపునాయిపల్లె మేజర్ న్యూస్:**ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతి అని ప్రధానోపాధ్యాయుడు మురళీ కృష్ణ అన్నారు. మకరసంక్రాంతి లేదా సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యమైన పండుగగా నిలిచింది ఆయన అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాయసం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంద జనవిజ్ఞాన వేదిక నాయకులు, ఉపాధ్యాయుడు సుజన్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను దేశంలో చాలా వైభవంగా జరుపుకుంటారు అని అన్నారు. మనదేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు అని అన్నారు. సంక్రాంతి సమయం కేవలం పండగలా మాత్రమే చూడకూడదని, సూర్యుడి మార్పును కూడా ఈ పండగ సూచిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెలుగు ఉపాధ్యాయుడు బేరిమోహన్ మాట్లాడుతూ సంక్రాంతి పండగను కొన్ని రాష్ట్రాల్లో మాఘి అని కూడ పిలుస్తారు. ఈ పండగ సూర్య భగవానుడికి అంకితం అని చెబుతుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు అని తెలియజేశారు. సంక్రాంతి ద్వారా విద్యార్థులకు తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను పరిచయం చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కృష్ణ కిషోర్, మల్లికార్జున రెడ్డి, రాజశేఖర్, ఆదినారాయణ, మస్తాన్, సుబ్బయ్య, నరేంద్ర, మహిళా ఉపాద్యాయులు, జయ రానమ్మ, సుజాత, లీలావతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## బస్సుయాత్ర విజయవంతం

**(మొదటి పేజీ తరువాయి)** అధికారం కోసం చంద్రబాబు నాయుడు ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకుంటారని నారాయణస్వామి అన్నారు కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఎప్పుడు కూడా నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో మరోసారి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు న్యాయం ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యమవుతుందని అది ఇప్పటికే ఆయన నిరూపించారని ఉప ముఖ్యమంత్రి అన్నారు పేదలు ఎప్పటికీ పేదలుగా ఉండాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారని బడుగు బలహీన వర్గాలు పెద్ద చదువులు చదవకూడదని వారికి ఎలాంటి ప్రభుత్వ సహాయం అందకూడదని చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ బీసీ మైనార్టీ ఎస్టి కులాలు చెందిన విద్యార్థులు మంచి చదువులు చదువుకున్నట్లు తెలిపారు సామాజిక న్యాయం ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అవుతున్నట్లు తెలిపారు సమావేశంలో జిల్లా వైకాపా అధ్యక్షుడు సురేష్ బాబు చైర్మన్ సింగ సాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు సాయి కృష్ణ గోపాలస్వామి గిద్దలూరు పరిశీలకుడు వైకాపా నేత బంగారు సీనయ్య వైకాపా మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నకిలీ బంగారు తాకట్టు కేసులో నిందితుల అరెస్టు

**- టూ టౌన్ సిఐ ఇబ్రహీం**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయం ఎస్ బిఐ బ్రాంచి లో నకిలీ బంగారం పెట్టి రూ 3.17 కోట్లు కాజేసిన కేసులో 7 మందిని అరెస్టు చేసినట్లు టూటౌన్ సిఐ ఇబ్రాహీం తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు టౌన్ శివాలయం ఎస్‌బిఐ బ్రాంచ్ నందు గోల్డ్ అప్రైజర్‌గా పనిచేయుచున్న పుల్లగుర చంద్ర మోహన్, వుప్పు చలపతి, అవ్వారు నాగ శ్రీనివాసులు అచ్యుత గురుస్వామి తూగుట్ల వెంకట సుబ్బయ్యలను అరెస్టు చేశామని ఆయన వివరించారు. వారు ఇంకా కొంత మందితో కుమ్మక్కు అయి నకిలీ బంగారు ఆభరణాలు ప్రొద్దుటూరు టౌన్ శివాలయం బ్రాంచ్ నందు తనఖా పెట్టి, గోల్డ్ అప్రైజర్ చంద్ర మోహన్ ఇచ్చిన ష్యూరిటి సర్టిఫికేట్‌తో బ్యాంకు అధికారులను నమ్మించి, బ్యాంకును మోసం చేసి రూ.3,17, 40, 647.18 రూపాయలను ఫేక్ గోల్డ్‌లోన్‌ల ద్వారా పొందినట్లు పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్ పిర్యాదు మేరకు నవంబర్ 6వ తేదిన ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు విచారణలో భాగంగాపై తెలిపిన ముద్దాయిలను అరెస్ట్‌చేసి ప్రొద్దుటూరులో హాజరు పరుచగా, మేజిస్ట్రేట్ ముద్దాయిలకు రిమాండ్‌కు ఆదేశించారని ఆయన తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తంబళ్లపల్లె కి చెందిన టిడిపి నాయకుడు మద్ది రెడ్డి కొండ్రెడ్డి కి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి తంబళ్లపల్లెలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భూకబ్జాలకు కెరాఫ్ తంబళ్లపల్లె నిలిచిందని ఆరోపించారు. నియోజకవర్గంలో వైకాపా నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. భూకబ్జాలలో భూములు పోగొట్టుకున్న ప్రతి ఒక్కరికి తెదేపా అధికారంలోకి రాగానే తిరిగి వారి భూములు వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా చేరికతో టిడిపి గెలుపు ఖాయం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంముక్కా రూపానంద రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన చిట్వేల్ యువ నాయకులు కాకర్ల నాగార్జున నాయుడు తెలుగుదేశం పార్టీ లో ఈ నెల 18 తేదీన చేరపోతున్న ముక్కాచారి ట్రబుల్ ట్రస్ట్ అధినేత రూపానంద రెడ్డి గారిని అయన స్వగృహంలో కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కరూపానంద రెడ్డి చేరిక కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు సోపానం అన్నారు. రూపానంద రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు జైలో ఉన్నపుడు మీరు చేసిన కార్యక్రమాలు అన్నమయ్య జిల్లా లోనే తెలుగు దేశం శ్రేణులకి స్ఫూర్తిగా నిలిచాయని నాగార్జున టీం ని అభినందించి వచ్చే సార్వత్రిక ఎలక్షన్ లో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి ని 30000 పై మెజారిటీ సాధించి బాబుకి గిఫ్ట్ఇవ్వాలి అని ఆదిశగా అందరం కలిసి పార్టీ కోసం పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కందుల వారి పల్లి ఉప సర్పంచ్ బాలు రెడ్డయ్య, కాకర్ల కోటేశ్వరరావు, తుంగా సుబ్బారాయుడు, బుంగటావుల నాగార్జున పాల్గున్నారు.

## బి. సి. ఆర్.ను మర్యాద పూర్వకంగా కలిసిన ముక్కా రూపానందరెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలంలో ముక్కావారిపల్లికి చెందిన ముక్కా రూపానందరెడ్డి, రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడుని మర్యాదపూర్వకంగా కలుస్తూ ముక్కా రూపానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహిళల చూపు కాంగ్రెస్ వైపు

**(మొదటి పేజీ తరువాయి)**సంస్థల్లో రిజర్వేషన్ల ద్వారా లక్షలాది మంది మహిళలు సర్పంచులు, ఛైర్మన్లు, మేయర్లు కాగలిగారన్నారు. బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారుతల్లి పథకాన్ని, గృహిణుల కోసం అమ్మహస్తం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ప్రభుత్వం బంగారుతల్లి, అమ్మహస్తం పథకాలను రద్దు చేసిందన్నారు. డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తగ్గించిందన్నారు. మద్యపాన నిషేధం పథకం వల్ల మహిళల పుస్తెలు తెగుతున్నాయని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో గృహిణులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తుందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. తులసిరెడ్డి సమక్షంలో కడప నగరానికి చెందిన రమాదేవి, రుక్మిణి, ఎన్.లక్ష్మి, డి.లక్ష్మీ, సుకన్య, దివ్య, నాగరత్న, దేవిక, శాంతి, సుగుణ తదితర మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చీకటి చార్లెస్, గౌసియ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, ఆనంద్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌లో ఒకే కార్యకర్త విధులకు హాజరు

**-తంబళ్లపల్లె సిడిపిఓ నాగవేణి.**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఐసిడిఎస్ పరిధిలోని పెద్దమండ్యం మండలం సిద్దవరం పంచాయతీ జిల్లావాండ్లపల్లి అంగన్వాడి సెంటర్‌లోని కార్యకర్త శ్యామలమ్మ ఈనెల 5వ తేదీ నుండి విధుల్లోకి హాజరైనట్లు సిడిపిఓ నాగవేణి విలేకరులకు తెలిపారు. ఐసిడిఎస్ పరిధిలోని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలలో మొత్తం 306 అంగన్వాడి కేంద్రాలలో మాతా శిశు సంరక్షణ బాధ్యతలు ఆగిపోరాదని సచివాలయ ఉద్యోగులు పర్యవేక్షణలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి సెంటర్లో గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందివ్వడంతోపాటు తోపాటు చిన్నారులకు పాలతో పాటు బాలామృతం సకాలంలో ప్రతి ఇంటికి చేర్చడానికి సత్వర చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాలకు అందాల్సిన రేషన్ బియ్యం, కోడిగుడ్లు అంగన్వాడి సెంటర్లకు తరలించడానికి అంగన్వాడి సూపర్వైజర్ల పర్యవేక్షణలో కొనసాగుతున్నట్టు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో పలు అంగన్వాడి సెంటర్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఎక్కడ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు.

## అంగన్వాడీలకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం రాస్తారోకో

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ కార్మికుల సమ్మెను నిషేధిస్తూ జారీ చేసిన ఎస్మా జిఓను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. సోమవారం బి.కొత్తకోట పట్టణంలో జ్యోతి చౌక్ నందు అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్మా జిఓ నెంబరు 2 ను రద్దు చేయాలని ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, ఎస్మా రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన పౌష్టికాహారం సరఫరా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## గడ్డివామికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాముకి నిప్పు పెట్టడంతో సుమారు రూ.60 వేల విలువచేసే వరి గడ్డి బుగ్గిపాలయింది. మదనపల్లి మండలంలో సోమవారం వెలుగు చూసిన ఘటనకు సంబంధించి బాధిత రైతు తాలూక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు తెలిపిన వివరాలు.. మదనపల్లె మండలంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం.. మదనపల్లి మండలం వేంపల్లి పంచాయతీ బండకాడ పల్లికి చెందిన రైతు అమర నారాయణ ఇంటికి సమీపంలో పాడి ఆవుల మేత కోసం వేసుకొన్న గడ్డి వామికి ఆదివారం అర్థ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటిం చారు. దీంతో సుమారు రూ.30 వేల విలువైన వరి గడ్డి కాలిపోయి, బుగ్గిపాలు అయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటన స్థలము వద్దకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే గడ్డివామి పూర్తిగా కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు కేసు దర్యాప్తులో ఉంది.

## 10 మద్యం బాటిళ్లు స్వాధీనం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** సోమవారం పోరుమామిళ్ల ఎస్సై.మల్లికార్జునరెడ్డి మరియు ఎస్ఈబికి రాబడిన సమాచారము మేరకు ఎస్ఈబి సిబ్బంది,ఎస్సై, సిబ్బంది పోరుమామిళ్ల పట్టణం స్థానిక ఆర్టీసీబస్సు స్టాండ్ నందు ఒక వ్యక్తి వద్ద అక్రమంగా 10 మద్యం బాటిల్స్ కలిగి ఉండగా అతని వద్ద నుండి మద్యం బాటిల్స్‌ను స్వాధీన పరుచుకొని అతనిపై పై కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున్రెడ్డి తెలిపారు.

## ఎస్మాను వెంటనే ఉపసంహరించుకోవాలి

### -కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ డిమాండ్



**పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్:**గత 27 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసనను పట్టించుకోకుండా పైగా అంగన్వాడీలపై ప్రయోగించిన జీవో నెంబర్ 2 "ఎస్మా" ను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. 1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అంగన్వాడీ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం నీరుగార్చే విధంగా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఏమి పట్టించుకోకుండా, కనీస వారి అవసరాలకు సరిపడా జీతం ఉద్యోగ భద్రత మరియు వారు డిమాండ్లను పరిశీలించకుండా పైగా వారిపైనే "ఎస్మా" ప్రయోగించడం చాలా దుర్మార్గమని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాటతప్పం , మడమతిప్పం అని బీరాలు పలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క అంశంలోనూ కూడా మాట తప్పి, మడమతిప్పి పైగా భయభ్రాంతులను చేసే విధంగా ఉద్యోగస్తులపై విరుచుకుపడడం,చాలా దుర్మార్గమైన చర్య అని అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మాను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## లింగాలలో బైకు లారీ యాక్సిడెంట్



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో సోమవారం సాయంత్రం 6:30 టైంలో వైన్ షాప్ దగ్గర యాక్సిడెంట్ లింగాల వైపు నుండి పులివెందుల వైపు లారీ వెళుతుండగా పులివెందుల వైపు నుండి బైక్ లో వస్తున్న వ్యక్తి లారీని ఢీ కొట్టినట్టు సమాచారం బైక్‌లో వెళ్తున్న వ్యక్తికి తలకు తీవ్రగాయమైనట్టు అలాగే కాలికి గాయమైనట్టు తెలిపారు. హటావుటిన బైకుపై ఉన్న వ్యక్తిని రవికుమార్ కేసు నమోదుచేసి పులివెందుల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. లింగాల ఎస్ఐ రవికుమార్ ఇంకా వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఆంజనేయస్వామి ఆలయం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో పూర్వము నుండి ఉన్న కుల్లాయిస్వామి పీర్లచావటి శ్రీఅంజనేయస్వామి గుడి వైయస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాడా నిదులతోను మరియూ అంజనేయస్వామి దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నూతన దేవస్థానము సర్వాంగ సుందరముగా నిర్మింపబడినది. తమిళనాడు పనివారిచే దేవస్థాన నిర్మాణము చేయబడినది ఈ నెల, 10 వ తేదీ బుధవారం అంజనేయ స్వామి మూలవిగ్రహం, ధ్వజ శిఖర కలశప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు నిర్వాహమలు తెలిపారు . ప్రతిష్టతి బాగంగా సోమవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచన ,అగ్నిప్రతిష్ట, అంకురార్పణ, జలాధివాసం మంగళవారం మహాూష్నోపనం, మహా రుద్ర చండీ హోమ్మలు నిర్వహిస్తారని బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట తదుపరి అన్న దాన కార్యక్రమం రాత్రికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న వేద పండితుడు రామ్ కుమర్ శర్మ అద్వర్యమున పండితులచే ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై స్వామివారి కృపాకటాక్షాలను అందుకోవాలని వారు పిలుపునిచ్చారు.



### 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఏర్పాటు చేసిన

## వైఎస్ జగన్‌కి బాసటగా జన భగీథారీ కార్యక్రమం





**పులివెందుల మేజర్ న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల ఎత్తు భారీ విగ్రహం ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బిసిల కోసం తలపెట్టిన సామాజిక న్యాయంనకు మద్దతుగా నిలిచేందుకు పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న సచివాలయం, 4 వ వార్డ్ సచివాలయం నందు జే సీ యస్ పట్టణ కన్వీనర్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో జన భగీథారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ నర్సింహ రెడ్డి పాల్గొని సామాజిక న్యాయానికి మద్దతుగా ప్రజలతో సంతకాల సేఖరణ కార్యక్రమం నిర్వహించి తదుపరి వీధుల గుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రజలను ఉద్దేశించివారు మాట్లాడుతూ అంబేద్కర్‌లాంటి గొప్ప ఆశయాలు ఉన్న బడుగు బలహీన వర్గాల అభినవ ఆశాజ్యోతి జగన్ మోహన్‌రెడ్డి అని తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ షాహిదా కాంతమ్మ, ఖాదర్, వైకాపా నాయకులు మస్తాన్ సిద్దయ్య గండి ఆంజనేయులు, ఫైర్ రామకృష్ణ,ఈశ్వరయ్య, నవీన్ కుమార్,హరి, కిరణ్, చాంద్ భాష, పెద్ద యెత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వైకాపా పాలనలో చీకట్లో యువత భవిత సాగుతోంది

### - రాష్ట్ర, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు




**పులివెందుల మేజర్ న్యూస్:**చీకట్లో యువత భవిత సాగుతోంది జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత. మన బిడ్డల జీవితాల్లో చీకటి జీవితాలు కొనసాగుతున్నాయని తెలుగు యువత జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి మరియు కార్యదర్శి రవితేజ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత భవితను అంధకారంలోకి తీసుకెళ్లే విధంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, ఒక్క డిఎస్సీకి, పోలీసుల ఉద్యోగాలు భర్తీ, పెట్టుబడులు లేవని, తెదేపా ప్రభుత్వంలో రాష్టానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిస్తే జగన్ మాఫియా ముఠాను తయారు చేస్తూ, జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను తరిమివేగా, తెదేపా ప్రభుత్వంలో టీచర్ ఉద్యోగాలు అందించగా, జగన్ వి వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలు ప్రజలకు అందిస్తున్నారని, జగన్ రెడ్డి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్టాన్ని నాశనం చేసే పరిస్థితులు కొనసాగుతున్నాయని, సంక్షేమం వద్దకు వస్తే సంక్షోభ దిశగా పయణమవుతు రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారు కాగా, పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతున్నాడని, అన్న క్యాంటిన్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న భీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబరెంట్, రైతు సబ్సిడీలు, దళిత, బిసిల పథకాలు మొదలగు వాటిని ప్రజలకు దూరం చేయడం జరిగిందని ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 100 కుపైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేయడం జరిగిందని అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని రూ. 10 ఇచ్చి. 100 కొట్టేయడం తెలుసా. అదే జలగన్న పాలసీ స్పెషాలిటీ అని ఈ జలగ ప్రభుత్వం వేసిన విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు, పన్నులు, పెట్రో ధరలు, బాదుడు, అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై ఈ 5 ఏళ్లలో 5 నుంచి రూ. 6 లక్షల భారం మోపాడు. అప్పులు,ఎవరు కడతారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీ కార్డును మరింత మందికి దరిచేర్చిన ఘనత జగన్ దే - ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆరోగ్యశ్రీ కార్డును మరింత మందికి దరి చేర్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దొరసానిపల్లె గ్రామంలో ఆర్‌బికే వద్ద ఏర్పాటుచేసిన కొత్తఫీచర్లతో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామాపురం, దొరసానిపల్లె, తిమ్మయ్య కాలనీ పరిధిలో దాదాపు 2300 ఇళ్లు వుండగా, వారిలో దాదాపు 80% మంది ప్రజలకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయన సిఎం అయిన సమయంలో పేదవారు 2లక్షల రూపాయలు చేతిలో లేక కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయారని, ఆ స్థితి నుండి కాపాడేందుకే 1055 రకాల జబ్బులకు ?5లక్షల పరిమితితో రాష్ట్రవ్యాప్తంగా కార్పోరేట్ హాస్పిటల్స్ లో వినియోగించేలా అందజేశారని వివరించారు. కానీ వైఎస్ఆర్ మరణం తర్వాత పాలకులు ఈ ఆరోగ్యశ్రీ కార్డుల మెరుగుదలకు ఏమాత్రం కృషిచేయలేదని విమర్శించారు. 2014లో సిఎంగా వున్న చంద్రబాబునాయుడు కూడా దాదాపు 1509 జబ్బులకు మాత్రమే 5లక్షల రూపాయలతో కొనసాగించారని వివరించారు. కానీ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం 3555 జబ్బులకు క్యాన్సర్ తో సహా, రాష్ట్రంతో పాటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాల్లో కూడా వినియోగించుకునే అవకాశంతో పాటూ సంవత్సరానికి ?25 లక్షలకు మొత్తాన్ని పెంచారని, వైద్యం తర్వాత జీవనానికి కూడా తగినంత మొత్తం ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ జేష్టాది శారద, సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ, మునివర, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి, ఎంపిటీసి మేరి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీలు రిలేదీక్షలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తహసిల్దార్ కార్యాలయం వద్ద 28వ చేరుకున్న అంగన్వాడీల ఆందోళన సందర్భంగా సోమవారం రిలే దీక్షలు, మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరము సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వము అంగన్వాడీ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తా ఉందని 28 రోజుల నుంచి శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి వారిపై యస్మ చట్టాన్ని తీసుకువచ్చి ఈ విధంగా వారిని మానసిక వేదనకు గురి చేయడము ఎంతవరకు సమంజసమని అన్నారు ఇప్పటికైనా ఎస్మా చట్టాన్ని రద్దుచేసి వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా అంగన్వాడీలు తీసుకుపోతారని అవసరమైతే ఏపీలో బందు నిర్వహించడానికి కూడా వెనుకాడరని అన్నారు. అంగన్వాడికి మద్దతుగా కొవ్వూరు బాలచంద్రారెడ్డి రాయలసీమ పరిరక్షణ సభ్యులు ప్రతాపరెడ్డి అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి పద్మ విజయ సువార్తమ్మ రాజీ గురుదేవి శివమ్మ సునీత మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# అవ్వ తాతలకు వరం రూ. 3000 పింఛన్

**-పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి**



**వీరబల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రూ 3000 రూపాయలు పించన్ అవ్వ తాతల పాలిట వరం లాంటిదని రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున్రెడ్డి అన్నారు వీరబల్లిలో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల పాలిట ఎంతో కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీలలోని పథకాలను కూడా 100% పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో లోని పథకాలనే కాకుండా ఇంకా అదనంగా ఎన్నో సంక్షేమ పథకాలను కూడా ఆయన ప్రవేశపెట్టి అర్హులైన వారికి అందజేస్తూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే సీఎం మొదటి స్థానంలో ఉన్నారని ఆయన అన్నారు. గ్రామీణస్థాయిలో సచివాలయాలను ఏర్పాటుచేసి పేదప్రజలు దూరప్రాంతాలకు వెళ్లకుండా వారి పరిధిలోనే రెవిన్యూ తదితర సంబంధించిన పత్రాలు అన్నిటిని అక్కడే పొందేలా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ నాడు నేడు మధ్యాహ్న భోజనం ఇలా ప్రతివాటిలోనూ మెరుగులు దిద్దు కుంటుపోవడం ఒక సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి విఆర్ విద్యాసంస్థల అధినేత వీఆర్ రెడ్డి మండల వైసీపీ నాయకుడు వీరనాగిరెడ్డి మట్లిసర్పంచ్ గోపీనాథ్ రెడ్డి సానిపాయ సర్పంచ్ నేతి ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జాతీయ క్రీడాకారిని హెూత్రిశ్రీ

**పీలేరు మేజర్ న్యూస్:** సోమవారం ఉదయం జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హెూత్రి శ్రీ, ఆమె తండ్రి టీ.ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీ.ప్రభాకర్ రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీ శిక్షణకు ప్రభుత్వం తరపున స్థలం కేటాయించాలని మంత్రిని కోరడం జరిగింది. అందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం తరపున తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి చిత్తశుద్ధిగా పనిచేస్తుందని అన్నారు. అందులో భాగంగానే "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రితో కూడా అపాయింట్మెంట్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల అనంతపూర్ లో జరిగిన 26వ ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్, గేమ్స్ మీట్ లో షటిల్ బ్యాట్మెంటన్ పోటీలో రాష్ట్రస్థాయిలో విజేత అయినందుకు హెూత్రి శ్రీని మంత్రి అభినందించారు. పై కార్యక్రమంలో జడ్పి



కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ అలియాస్ షామియానా షఫీ, పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ, పట్టణ ప్రముఖులు మరియు పెద్దిరెడ్డి కుటుంబ సన్నిహితులు స్వరాజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాడులో శ్రీ సహస్ర మహా చండీకా యాగం..!

**- అర్చకులు వెళ్లాల నరసింహయ్య శర్మ**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని శ్రీదేవి, భూదేవి శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో సహస్ర మహా చండీయాగం, వేద బ్రాహ్మణులచే(బెంగుళూరు) వేదబ్రహ్మ నారాయణ, సువర్ణ శ్రీనివాస శాస్త్రి వారి ధర్మపత్ని భవాని గాయత్రీ దేవి దంపతులచే ఆచరించారు. ఆలయ అర్చకులు వెళ్లాల నరసింహయ్య శర్మ, ధర్మ ధర్మపత్ని వెళ్ళాల నిర్మలాదేవిలు పేర్కొన్నారు. సోమవారం నుంచి 11వ తేదీ గురువారం వరకు కార్యక్రమాలు నిర్వహించబడునని నరసింహయ్యశర్మ తెలిపారు. సోమవారం ఉదయం గోపూజ యాగశాల ప్రవేశము శుద్ధి పుణ్యాహం (ఉదకశాంతి వాస్తు- రాక్షోఘ్న సూక్త పారాయణము)కుండ సంస్కార పూర్వక అగ్ని జననం నిర్వహించామన్నారు. మంగళవారం ఉదయం నుండి గణపతి పూజ, కలశ స్థాపన పూజ,చండికయాగం, సాయంకాలం లలిత సహస్రనామ, లక్షణ మంగళహారతి వంటి కార్యక్రమాలు జరుగును అన్నారు. 10వ తేదీన బుధవారం ఉదయం సూక్తది పఠనం,కలసస్త, దేవతాపూజ, చండీయాగం, సాయంత్రం లలిత సహస్రనామ లక్షార్చన, ఆష్టావదాన,సేవ, మహా మంగళ హారతి. 11వ తేదీ గురువారం ఉదయం సూక్తది పఠనం పట్టణం, మధ్యాహ్నం 12 గంటలకు మహా పూర్ణహుతి మహా మంగళహారతి, విద్వత్ ,జన గౌరవార్పణం, మహాదాశీర్వాదం వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని వారు పేర్కొన్నారు. కావున నాలుగు రోజులు జరిగే యాగమునకు మండలంలోని భక్తులందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

# అవినీతి చక్రవర్తులకు కాలం చెల్లింది

**-నియంత జగన్ ను ప్రజలు నమ్మరు**

**-మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైసిపి అవినీతి చక్రవర్తుల కు కాలం చెల్లిందని వచ్చే ఎన్నికల్లో నియంత జగన్ మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. రాయచోటి పట్టణం బోస్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేశారని ఎక్కడ ఎలాంటి పని చేయకుండా ప్రాజెక్టు నిర్మాణం పక్కన పెట్టేసారని విమర్శించారు ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి వచ్చి సస్యశ్యామలం అయ్యేది అన్నారు కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి ఎత్తిపోతల పథకాల ద్వారా తీసుకొస్తామని 5000 కోట్లతో టెండర్లు పిలుసుకొని భోంచేసే పథకం చేపట్టారన్నారు అప్పటి ముఖ్యమంత్రులు రామారావు రాజశేఖర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణానికి పాటుపడ్డారని గుర్తు చేశారు. మూడు వేల కోట్లతో చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని చెప్పుకున్న నేతలు ఎక్కడ ఎంత ఖర్చు చేశారో తెలిపే దమ్ము ధైర్యం లేదన్నారు రాయచోటి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఊరు బయట తూతూ మంత్రంగా వేశారని ఊర్లో వేసిన వాటికి కనెక్షన్ ఇచ్చే దిక్కు లేదన్నారు ఎమ్మెల్యేలు ఎంపీలు అవనీతిలో మునిగితేలుతున్నారని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. రైతుల వ్యతిరేక ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు రైతుల కోసం తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదిలి రా కార్యక్రమం పెట్టారని తెలిపారు రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక ఒకవైపు వర్షాభావ పరిస్థితులు సహకరించక నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారని అయితే ప్రభుత్వం రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ క్రాఫ్ ఇన్సూరెన్స్ నాలుగున్నర సంవత్సరాల నుంచి ఊసే లేదన్నారు



వ్యవసాయం రైతులకు ఉరి వేసుకునే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు ఇసుక మట్టి భూ అక్రమాలతో డబ్బులు సంపాదించి వచ్చే ఎన్నికల్లో డబ్బు పెట్టి ఓట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉందని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు రాయచోటి పట్టణానికి 2019లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంద పడకల ఆసుపత్రి మంజూరు చేసి నిధులు స్టాప్ కూడా జీవోలో పేర్కొన్నారని అయితే ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మేము మంజూరు చేయించిన వాటికి ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు అన్నారు టిడిపిలో టిట్కో ఇల్లు మంజూరు చేస్తే వాటికి కూడా రంగులు వేసుకొని తాము మంజూరు చేయించామని ప్రారంభత్సవాలు చేస్తారేమో అని రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్య మంత్రిని చేస్తాం రాయచోటి నియోజకవర్గం నుంచి తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని ఇందులో ఎలాంటి డోకా లేదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు తెలుగుదేశం పార్టీలోకి ఎలాంటి నాయకులు వచ్చిన సాధారంగా స్వాగతం పలుకుతామని వచ్చిన నాయకులకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా సంబేపల్లి మండలం జడ్పిటిసి సభ్యుడు నరసారెడ్డి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : జె.సి ఫర్మన్అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలకు కాలపరితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలను



నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్-ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి : ఏఎస్పీ రాజ్ కమల్

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఏఎస్పీ రాజ్ కమల్ జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఏఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 60 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా ఏఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను



అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అలాగే స్పందన కార్యక్రమంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఏఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఏఎస్పీ రాజ్ కమల్ తెలిపారు.

# అందరి చూపు టిడిపి పార్టీ వైపే : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమరానికి సిద్ధం

భారీ మెజార్టీతో గెలుపొందుతాం – సంక్రాంతి తర్వాత పార్టీలో చేరికలు – టీడీపీ పార్టీకార్యాలయం ప్రారంభించిన పుత్తా నరసింహారెడ్డి


శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో పుత్త..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేస్తామని భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజక వర్గ ఇంచార్జి పుత్తానరసింహారెడ్డి అన్నారు. సోమ వారం మండల కేంద్రమైన వల్లూరులోని కడప–తాడిపత్రి ప్రధాన రహదారిలో మండల టిడిపి పార్టీనూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ముందుగా అక్కడే ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామికి పుత్తా నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే చాలా గ్రామాల నుంచి ప్రజలు తెలుగుదేశం పార్టీలో చెరారన్నారు. సంక్రాంతి పండగ తర్వాత ఇంకా ఎక్కువ పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. మండలం నియోజక వర్గ స్థాయిలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారన్నారు. వారందరి సహకారం తోనే పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు. ఎక్కువగా సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు పార్టీలో చేరే దానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభంజనం ప్రారంభమైంది అన్నారు. ఈసారి ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధిస్తామన్నారు, 30 నుంచి 40 వేలు మెజార్టీ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. వైసీపీ పాలనలో విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు అదర అభిమానాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 60 గ్రామపంచాయతీలో టిడిపి పార్టీలో చేరారు అన్నారు. ఒక వీరపునాయిని పల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు గాను 17 పంచాయతీల్లో చేరిన వారిలో మా పార్టీ బలం ఉంద న్నారు, ఇంకా ఆరు మండలాల్లో ఎక్కువగా ప్రజలు పార్టీలో చేరుతారు అన్నారు. గతంలో ఎన్నడు లేని ప్రజా సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు తీసుకు వస్తారన్నారు. అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. తమ పార్టీ గత ప్రభుత్వ హయాం లో ఎవరిని ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. ప్రస్తుతం అంగన్ వాడీలు, మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెలకు సమ్మె చేస్తూ ఉంటే పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల భవితవ్యం, ప్రజల సంక్షేమం పైనే కృషి చేస్తానన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో టిడిపి యువ


టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న పుత్త నరసింహారెడ్డి..


టిడిపి కార్యాలయం ప్రారంభిస్తున్న పుత్త..

నాయకులు పుత్తా లక్ష్మి రెడ్డి పాల్గొనిపార్టీ నాయకులనుకార్యకర్తలను పేరు పేరునా పలకరించారు. మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచి రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చినటిడిపి నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొనిపుత్తా నరసింహారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామ కృష్ణారెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి రామచంద్రారెడ్డి, టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాష, కడప పార్లమెంట్‌బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రెటరీ కోప్పల చిట్టిబాబు, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు, టిడిపి నాయకులు ఓబాయపల్లి చెన్నారెడ్డి,ఓబులేసుయాదవ్,ఇసుక పల్లె వెంకట సుబ్బారెడ్డి, రాజేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరిసురేష్,శివారెడ్డి,రాఘవేంద్ర, బీసీ నాయకులు,ఎస్సీనాయకులు,మైనార్టీలు, ఐటిడిపి, తెలుగుయువతకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశం పార్టీలో నిత్యకృషీవలుడు నాగూర్ వలి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో నిత్య కృషీవలుడు నాగూర్ వలి అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం, మాజీ శాసనసభ్యులు టిడిపి నాయకులు షాజహాన్ బాషాలు కితాబునిచ్చారు. స్థానిక బెంగళూరు బస్టాండ్ టిడిపి కార్యాల యంలో నాగూర్ వలి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమ వారంజరిగినఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథులు సుగవాసి బాల సుబ్ర హ్మణ్యం, షాజహాన్ బాషా లను శాలువ,గజ మాల తోపాటు పుష్పగుచ్ఛం అందించి సన్మానిం చారు.అనంతరం పార్టీ నాయకులు, కార్య కర్తలు,అభిమానులు సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.ఈ సంద ర్భంగా సుగ వాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ



నాగూర్ వలి అందరితో కలివిడిగా ఉండే మనస్తత్వంతో నాయకుడిగా మరింత ఉజ్వల భవిష్యత్తును అందుకోవా లని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ సోదర సమానుడైన నాగూర్ వల్లికి పుట్టినరోజు శుభాకాం క్షలు తెలి పారు.అతనికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు. అనంతరం నాగూర్ వలి మాట్లా డుతూ తన పుట్టినరోజు ను అభిమానులు మధ్యలో జరుపుకోవడం ఆనం దంగా ఉందన్నారు. రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్ష ఉన్నవారికి మార్గదర్శిగా నడిపించే నాయకుడు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని చెప్పారు.త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి, ఎంపీగా సుగవాసి బాలసుబ్రహ్మణ్యం,ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా గెలుపునకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికిశక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కట్టా దొరస్వామి నాయుడు కేక్ కట్ చేసి నాగూరు వల కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడ్ మల్లికార్జున నాయుడు,షంషీర్,పెద్దసంఖ్యలో అభిమానులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూర్ భాషా దూదేకుల సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతా

నూర్ భాషా దూదేకుల సంఘ చైర్మన్‌కు ఘన స్వాగతం – పులివెందులలో బైక్ ర్యాలీ



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసి పులివెందులకు వచ్చిన ఓతూరు రసూల్ సాహెబ్ కు దూదేకుల సంఘ నాయకులు, వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడనుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ పూల అంగళ్ళ వరకు నిర్వహించి పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దూదేకుల సంఘ నాయకులు చైర్మన్కు దుశ్యాలవాలతో సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,ఎంపీఅవినాష్‌రెడ్డికి, వైయస్ కుటుంబీకులకు, వైకాపా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు





తెలియజేస్తున్నా అన్నారు. నూర్ భాషా దూదేకుల సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతామన్నారు.నూర్‌భాషాదూదేకులకోసం అహ ర్నిశలు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్‌కమిటీ చైర్మన్ చెన్నప్ప, వైస్ చైర్మన్ సర్వత్వం రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, ఫక్రుద్దీన్, బాదుల్లా, నాని, చలపతి పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తాం

జయమ్మ కాలనీకి చెందిన 30 మంది యూత్ తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ మున్సిపాలిటీ నాయకుల అధ్యర్యం లో సోమవారం పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి బీటెక్ రవి పార్టీలో చేరినా వారికి అజయ్,హరీష్,కుమార్,శివ,భాషా, హర్షపవన్ ,రియాజ్,ఆకాష్,ప్రకాష్,రమణ,మధు,కుళ్లయా భాషా, రెడ్డేయ్య, చరణ్, విష్ణు, గురుతేజ, పృధ్వి, నవీన్, అజయ్,అంజి బాషా వారి అందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు రాబోయే ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తాం అని బీటెక్ రవి ని పులివెందులలో గెలిపించి తీరుతామని పార్టీలో చేరిన వారు తెలియజేయడం జరిగింది. పులివెందుల నియోజకవర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరిన వారు వ్యాఖ్యానించడం జరిగింది.

# ఏపీ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మాస్టర్ నాయబ్ రసూల్




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఈ నెల 6వ తేదీ న విశాఖపట్నం లో న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారుగా నమ్మి శ్రీనివాసరావు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (సీఐడి) వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ నుండి ఎంవీ మాణిక్యాలరావు, తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి కె.శ్రీహరి పరిశీలకులగా హాజరయ్యారు. ఈ కమిటీ కాల పరిమితి జనవరి 6 2024 నుండి 2028 వరకు ఉంటుందని, అప్పటి వరకు రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కొనసాగుతుందని వారు ధృవీకరించారు. నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారంచేపించారు..అధ్యక్ష,కార్యదర్శులుగాఅచ్చుతరెడ్డి, వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు, న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గంలో కడప జిల్లా టైక్వాండో ప్రాధాన కార్య దర్శి అయిన మాస్టర్ నాయబ్ రసూల్ ఉప అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసి రాష్ట్ర కార్యవర్గంలోచోటుకల్పించారు.రాష్ట్రస్థాయి టైక్వాండో కార్యవర్గం లో నాయబ్ రసూల్‌కి సముచిత స్థానం లభించడం వల్ల కడప జిల్లా కోచ్ లు బాషా, సలీమ్,బాలు,గోవర్ధన్,ఉస్మాన్,రంగస్వామి, సుభాష్ లు హర్షం వ్యక్తం చేశారు

# పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలోకి చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్ :** బి.మఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తెదేపా లో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక మైదుకూరు నియోజవర్గం బి.మఠం మండలం నరసన్నపల్లె గ్రామానికి చెందిన యస్.చంద్రాయుడు,ఈస్వరయ్య, పెద్దగురువయ్య, మల్లి,చిన్న గురువయ్య,నరసింహులు వారి అనుచర వర్గం సుమారు 60 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపాలో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మాజీటిటిడ చైర్మన్‌పుట్టాసుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అన్నివిధాల సముచిత స్థానం ఇస్తానని అందరితో కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లోకష్టపడినాగెలుపుకుకృషిచేయాలనికోరడమైనది.మండల అధ్య క్షులు సి.సుబ్బారెడ్డితోపాటుసీనియర్‌నాయకులుకార్యకర్తలుభారీగా పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సమీక్ష సమావేశాలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందల లోని వెలుగు ఆఫీస్ నందు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో అడిషనల్ డిపిఎం వసంతకుమారి మాట్లాడుతూ వెలుగు ఏరియా కోఆర్డినేటర్ నీలకంఠ రెడ్డి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది లింగాల, పులివెందుల,వేముల, వేంపల్లి, చక్రాయపేట మండలాల మండల సిబ్బంది యూనిట్ సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంలోకి రసాయన వ్యవసాయం చేసే రైతులను ఏ విధంగా తీసుకురావాలన్న దానిపైన చర్చ చేయడం జరిగింది నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ మండలాలు వారిగా పూర్తిగా పకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది అదే మీటింగ్లో ప్రతి గ్రామము నుండి వచ్చిన అన్ని మీటింగ్లలోనూ పకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు కూడా పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గురురాజు మాట్లాడుతూ సంఘం సభ్యులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం ఆచరించాలి ప్రతి లీడర్ కూడా ఆదర్శంగా ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే ఆవులకు ఇన్పుట్స్ కుమండల సమైక్య నుండి నిధులు మంజూరుచేయడానికి మేముసిద్ధంగాఉన్నామనిఅన్నారు.అదేవిధంగాప్రతిఒక్కరూ కూడా ఆరోగ్య కరమైన కూరగాయలు ఆకుకూరలు తినాలని వసంత కుమారి అంటూ మండల సమైక్యలో కిచెన్ గార్డెన్స్ విజిట్ చేసి అక్కడికి వచ్చినసభ్యులందరికీ వివరించడంజరిగింది.ఎన్ఎఫ్ఏనరసింహారెడ్డి,మాస్టర్ట్రైనర్భాస్కర్రెడ్డి, ముద్దులప్రతాప్,యూనిట్ఇన్చార్జిస్,క్లస్టర్కోఆర్డినేటర్స్,ఆనిమేటర్లు పాల్గొన్నారు

## ఆడుదాం- ఆంధ్రామండల స్థాయి క్రీడా పోటీలు



**రాజుపాళెంమేజర్ న్యూస్ :** ఇప్పటివరకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు సచివాలయ స్థాయిలో ముగిశాయని ఇకనుంచి మండల స్థాయి పోటీలను నిర్వహిస్తామని ఎంపీడీవో వెంకటరెడ్డి తెలిపారు. సచివాలయం స్థాయిలో ఎంపికైన టీములు ఈనెల 10వ తేదీ నుంచి 20 తేది వరకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. క్రికెట్ పోటీలు ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు అర్కటవేముల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతాయన్నారు. సోమవారం ఎంపీడీవో క్రికెట్ పోటీలు జరిగే క్రీడా మైదానాన్ని ఫిజికల్ డైరెక్టర్ గ్రామ సచివాలయం సిబ్బంది పంచాయతి కార్యదర్శి తో కలిసి పరిశీలించారు. అలాగే కబడ్డీ వాలీబాల్ కోకో బ్యాడ్మింటన్ పోటీలను మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఎంపికైన టీం లోని క్రీడాకారులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన టీములు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి నగదు బహుమతులను అందిస్తారన్నారు. మండల స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు

## శివనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో 10 కుటుంబాలు చేరిక

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి సమక్షంలో జమ్మలమడుగు మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ పరిధిలోని బిఆర్ కొట్టాలకు చెందిన 10 కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు చేసే అరాచకాలను చూడలేక రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ మేరకు వెంకటకృష్ణ, చంద్రఓబుల్ రెడ్డి, రాంబాబు నాయక్, గోపాల్ నాయక్, వెంకటరమణ యాదవ్, రాముడు నాయక్, తదితరులు పార్టీలో చేరినారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీశివనాథ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా,చంద్రబాబునుముఖ్యమంత్రిగాచేయాలనికోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్య నారాయణరెడ్డి, చౌరెడ్డి,పాల్గొన్నారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి

## వైవీయూలో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయంలోసంక్రాంతి ముందే వచ్చేసింది. గురుకుల ప్రాంగణం ముత్యాల ముగ్గులు గొబ్బెమ్మలతో అలరారగా, యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టడంలో పోటీ పడగా, సాంప్రదాయ కోలాటాలు,హరిదాసుసంకీర్తనలతో విశ్వ విద్యాలయం సంక్రాంతి సంబరాలు కన్నుల పండుగ సాగాయి. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆచార్యులు విజయభారతి, కంప్లైంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగాకుల సచివులు ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యుల ఎస్ రఘునాథరెడ్డి హాజరై ప్రారంభించారు. పిల్లలను ఆశీర్వదించు, బోగి మంటలు, సంక్రాంతి లక్ష్మికి పూజచేసి పండుగను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి ప్రీతికరమైన పండుగ అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ. సంక్రాంతి నాటికి రైతులు పండించే నవధాన్యాలు ఇంటికి చేరుతాయి. అందుకు కృతజ్ఞతగా రైతులు సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకుంటారు. పంటలు పండటానికి కారణమై తమకు జీవనాధారమైన పశువులను కనుము పండుగ పేరుతో, గొబ్బెమ్మలను ధాన్యలక్ష్మి రూపంగా పూజిస్తారని వివరించారు. వచ్చే సంవత్సరం విశ్వవిద్యాలయంలో మరింత గొప్పగా సంక్రాంతిని నిర్వహించేలా చూస్తామన్నారు. అధికారులు,విద్యార్థులు ,అధ్యాపకులు ఉట్టి కొట్టడంతో పోటీ పడ్డారు. విద్యార్థులుఉత్సాహంగా గాలిపటాలను వదిలారు. విద్యార్థినిలుముగ్గులువేయడంతో పోటిపడ్డారు .విద్యార్థులు గ్రామీణ సాంప్రదాయాలను ఆనాటి ఆచార వ్యవహారాలను పరిచయం చేస్తూ వేడుకలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులుపాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా బత్యాలని కలిసిన ముక్కా రూపానందరెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ నందు మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ని కలిసి అతి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరిపోతున్నట్లుగా తెలిపిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కారూపానంద రెడ్డి.ఈ సందర్భంగా పార్టీలోకి వస్తున్నందుకు ముందుగా రూపానంద రెడ్డికి స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు..., ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బంది కలిగించే భూ హక్కు చట్టం రద్దు చేయాలి

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టేందుకే అధికార పార్టీ వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం యాక్టు వెంటనే రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ రాష్ట్రాలరీజినల్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కుంటుమల్ల రామ్మోహన్ ,సీనియర్ న్యాయవాది కొత్తమాస్ భాస్కర్ బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్య భూ హక్కులను నిర్ధారించడానికి ఆర్డిఓ, జేసీ కోర్టులు పనిచేస్తున్నాయని, తాలూకా జిల్లా స్థాయిలలో సివిల్ కోర్టులు ఉన్నాయని అలాంటప్పుడు మరలా ప్రత్యేక చట్టం ద్వారా ల్యాండ్ టైటిల్ నిర్ధారించడానికి రెవెన్యూ అధికారులను నియమించడం అనేది కేవలం పేద ప్రజల వ్యవసాయ భూములను అధికారంలో ఉండే పెద్దలు కబ్జా చేయడానికి ఉపయోగ పడుతుందని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయస్థానాలు కీలకంగా ఉన్నాయి, అలాంటి న్యాయస్థానాలను పక్కనపెట్టి ల్యాండ్ టైటిల్ కి ఒక రెవెన్యూ అధికారిని జిల్లా స్థాయిలో నియమిస్తే సామాన్య ప్రజలకు వారి ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని విమర్శించారు. అంతేకాకుండారాష్ట్రవ్యాప్తంగా 553 కోర్టులు ఉన్నాయని 553 కోట్లలో పరిష్కారం కానీ భూ వివాదాలు కేవలం 26 జిల్లాలలో 26 మంది అధికారు లను అధికారులను పెడితేఎలా పరిష్కారమవుతారని కేవలం భూ హక్కు చట్టం వల్లప్రజలను రెవెన్యూ అధికారులువారికార్యాలయం చుట్టూ తిప్పుకోవడం తప్ప మరి ఏమి చేయలేరని విమర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లీగల్ సెల్ వైస్ చైర్మన్ కుంటుమల్ల రామ్మోహన్ ,సీనియర్ న్యాయవాది కొత్తమాస్ భాస్కర్ బాబు

## కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ : ఎంపిడిఓ దివిజ సంపతి



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**వేంపల్లె మేజర్న్యూస్:** మండలంలోని ఆయా సచివాలయ పరిధిల్లో దాదాపు 11977 ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వేంపల్లె మండలాభివృద్ధి అధికారిణి దివిజ సంపతి అన్నారు.సోమవారంస్థానిక గురుగు వీధిలో ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీతో కలిసి ఆమె లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులుపంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా పొందే సేవలపై అవగాహనకల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని18సచివాలయాలద్వారా 15065 కుటుంబాలు ఆరోగ్యశ్రీ కార్డుకు అర్హత ఉండగా..మొదటి విడతలో 11977 కుటుంబాలకు వైఎస్ఆర్ఆరోగ్యశ్రీకార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రెండో విడతలో మిగిలిన కార్డులు లబ్ధిదారులకుపంపిణీ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంపిపి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ..వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.అంతేకాకుండాఅభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగావైకాపాప్రభుత్వంపాలనదేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. లబ్ధిదారులు ప్రతి సంక్షేమాన్ని సద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాబాషరీఫ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబిబుల్లా, రాజ్కుమార్,పిహెచ్సివైద్యురాలుడాక్టర్ స్వాతి సాయి, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య నుండి వచ్చిన రామ అక్షింతలు పంపిణీ చేసిన చిట్వేలు యువత

**చిట్వేలి మేజర్న్యూస్** : చిట్వేల్ మండలం చిట్వేలి గ్రామం నందు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో అయోధ్య రాముల వారి నుండి తెచ్చిన అక్షింతలు బియ్యం ప్రతి ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. వీటిని ప్రతి ఒక్కరూ అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట 22వ తేదీన జరుగును అదే రోజున ప్రతి ఒక్కరూ సాయంత్రం సూర్యాస్తమ తర్వాత సకల దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఇంటింటా 5 దీపాలు వెలిగించి వింటిని5విద్యుత్ దీపములతో , కోట్లాది ఇండ్లలో దీపోత్సవ పండుగ జరుపుకుంటే బాగుంటుందని తెలియజేశారు.. జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నామస్మరణతో ప్రతి స్మరించుకోవాలని విహెచ్ నీ వారుతెలిపారు.ప్రాణప్రతిష్ట రోజున ఆ అక్షింతలను ముందుగా పెద్దవారైతే నెత్తిన చల్లుకొని, పిల్లలు దీవిస్తూ వారికి అక్షింతలు వేయవలెను. భార్య భర్త ఆశీస్సులు తీసుకొని ఈ కార్యక్రమంలో భరత్ వారికి అక్షింతలు వేయవలెను. పిల్లలపుట్టిన రోజునఇతరశుభకార్యము లకు ఈ అక్షింతలతో దీవించడం ఎంతైనా మంచిదని వారిని ఆశీర్వాదం కోసంవచ్చినప్పుడుఈ అక్షింతలు వారి నుదుటిమీద చల్లితే సకల ఐశ్వర్యములు సంతోష ప్రాప్తి కలుగునని వారు ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో సుధీర్ మనీ సాయి శివకుమార్ గ్రామంలోపలువురు పెద్దలు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల శ్రీ శారద విద్యా మందిర్ లో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విద్యార్థులచే సంప్రదాయ వస్త్రాభరణాలు,రంగవళ్లులు, భోగి మంటలు, విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకు పిల్లలకు ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిఎన్‌వెంకటరమణ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### శివ పార్వతి స్కూల్లో

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేటలోని శివ పార్వతి స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు.నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ నరసింహా కుమార్.భోగిమంటలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రారంబిం చారు ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాదు ఇష్టంగా చదవండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి... విద్యార్థినీ, విద్యార్థులకువివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నవీన్, వి ఆర్ ఓ సోమశేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



### బాలికోన్నత పాఠశాలలో

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని చిట్వేల్ రహదారిలో ఉన్న బాలికోన్నత పాఠశాలలో ముందుస్తు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అందరూ ఉపాధ్యాయులు, విద్యార్థినులు నూతన వస్త్రాలు ధరించి, కలిసికట్టుగా కట్టెలు పేర్చి, ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ముందుస్తు బోగి మంటను అంగరంగ వైభోగంగా, ఆనందోత్సాహాలతో వేసి, సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులు సుజాత, మల్లీశ్వరి వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విశిష్టతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగేటట్లుగా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, ప్రసన్న కుమారి, రాణి సంయుక్త, గురుప్రమీల,దీప , మయూరి, జయలక్ష్మి, విజయలక్ష్మి, ప్రియాంక, కిరణ్ జ్యోతి, జ్యోతీశ్వరి, లలిత కుమారి, హేమలత గ్లోరి కిరణ్ , సుగుణ,సుధ,అనిత,రాజ్య లక్ష్మి, విజయ, ప్రమీల, హైమావతి, పార్వతమ్మ, నాగశ్రీ, శ్రీప్రియ, మాధురి, భారతీదేవి ,నాగరాజు, సుధాకర్ , రామయ్య,వర్మ,దశరథ రాజు, రామకృష్ణ , ప్రభాకర్, రవి, శివయ్య, పాఠశాల సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

### సంబేపల్లి హైస్కూల్లో



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేశారు.



విద్యార్థులు వేసిన కోలాటం, చెక్కభజన, సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. విద్యార్థులు ఆనందంతోపతంగులుఎగరవేశారు. ముందస్తు సంక్రాంతి సంబరాల సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో పాఠశాలకు హాజరు కావడం, విద్యార్థినిలు వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ యాదల శేషగిరి పాఠశాలలో రంగవల్లులు..

**వల్లూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండగ సెలవులను విద్యార్థులకు ఇవ్వడంతో సోమవారం ముందస్తుగా మండల కేంద్రమైన వల్లూరులోని శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులతో తీర్చిదిద్దారు చిన్నారుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి రంగురంగుల దుస్తులు ధరించి కోలాటం నృత్యాలు మైమరిపించాయి



ప్రతి ఏటా ఈ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తారు, ముందుగానే సంక్రాంతి పండగ వచ్చేసిందన్న సందడిలో సంతోషం వ్యక్తం చేసిన చిన్నారులు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




### శ్రీచైతన్యలో

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. సోమవారం పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు హరిదాసు, ధాన్యలక్ష్మీ వేషధారణలతో అందరినీ అలరించారు. పాఠశాల ఆవరణలో భోగిపళ్లు, భోగి మంటలతో ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ పండుగలు మానవ జీవితంలో అంతర్భాగం అన్నారు. అలాగే సంక్రాంతి పండుగ మన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. విధ్యార్థులు తమ తల్లిదండ్రుల మధ్య భక్తి శ్రద్ధలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు. అలాగే ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా కడపలో జరిగిన బాలోత్సవాల్లో పాల్గొని చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




### గోపికృష్ణ సెంట్రల్ స్కూల్ లో

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక దొరసానిపల్లె లోని గోపికృష్ణ సెంట్రల్ స్కూల్లో సోమవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నులు మిరురమిట్లు గోలిపేలా పాఠశాలలో అలంకరణ ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించి, సంక్రాంతి ప్రాముఖ్యతను తెలిపి, సంక్రాంతిలో పిల్లలకు చేసేటువంటి కార్యక్రమాలన్నింటిని స్కూల్ నందు తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడపజిల్లా బీజేపీ అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి పాల్గొని, గోపికృష్ణ స్కూల్ నందు నిర్వహిస్తోన్న సంక్రాంతి సంబరాలు పిల్లలకు హిందూ ప్రాముఖ్యత తెలియ చేసే విధంగా ఉన్నాయని, ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు కోలాటం, బండెద్దులు ఎలా నిర్వహిస్తారు. ముగ్గులపోటీలు, సంక్రాంతి పొంగలి వంటి కార్యక్రమాలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపికృష్ణ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోనేటి కృష్ణ ప్రదీప్, సందీప్ రెడ్డి, ప్రిన్సిపాల్ గంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### భవిత కేంద్రంలో ఆదరణ ఆధ్వర్యంలో

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భవిత కేంద్రం (ప్రత్యేక దివ్యాంగ చిన్నారుల)లో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకురాలు సంగీత మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున మా భవిత కేంద్రం నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం చాలా సంతోషమని అందుకు చిన్నారుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉన్నదని తెలిపారు. ఆదరణ సంస్థ వారి ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు భోగి పండ్లు వేయడం వారికి ఆట వస్తువులు అందించినందుకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగాసంస్థఅధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారుల సమక్షంలో ఇటువంటి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉండదని ఈ కార్యక్రమంలో మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణువర్ధన్, ఆదరణ స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు అమరావతి శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ, సభ్యులు కోటా నరసింహా రెడ్డి, బండి లక్ష్మీ దేవి పాల్గొన్నారు.

### పద్మావతి పాఠశాలలో

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలో అత్యధి నీక సదుపాయాలతో ఏర్పాటు చేయబడిన శ్రీ పద్మావతి పాఠశాలలో సంక్రాంతి ముందస్తు సంబరాలు విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య



సంస్కృతి సాంప్రదాయాల విలువలను కళ్లకు కట్టినట్లు ఏర్పాటుచేసి విద్యార్థులలో వాటి విలువను తెలియజేశారు శ్రీ పద్మావతి పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని గురించి భావితరలకు కచ్చితంగా తెలియాలి అని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటితోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ కల్చరల్ ఆక్టివిటీస్ పిల్లలకు సృజనాత్మకంగా విద్యను బోధించడం ముఖ్యంగా తమ పాఠశాలలోనే ఉంటూ అనునిత్యం వారి చర్యలు గమనిస్తూ విద్యార్థుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తామని తెలియజేశారు దాదాపు 20 సంవత్సరాల అనుభవం ఉన్న బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉండడం ఈ పాఠశాలకు చాలా మంచి శుభ పరిణామం అని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ తెలియజేశారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని నారా యణ పాఠశాల నందు ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ జి ఎం చెన్నకేసవ రాజు పాల్గొనిభోగిమంటలువెలిగించిభోగిపండుగ, సంక్రాంతి పండుగ,కనుమ పండుగ గురించి వివరించి చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు, అనంతరం విద్యార్థులు హరిదాసు, డూడు బసవన్నఅచ్చ తెలుగు పదహారు అణలపల్లెపడుచుల వేషధారణలో ఆకట్టున్నారు, అలాగే చిన్నారులతోనిర్వహించినసాంస్కృతికకార్యక్రమాలు ఎంతగానోఅలరించాయి,పాఠశాలప్రిన్సిపాల్ఎల్.సు నీతా రెడ్డి, ఉపాద్యాయులు,విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు..



## విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి బాలోత్సవాలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో ఉన్నటు వంటి సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి బాలోత్సవాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య లు తెలిపారు. ఈనెల 5,6 వ తేదీల్లో కడప నగరంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలోత్సవంలో శ్రీ నలంద పాఠశాల నుంచి అంశాలవారీగా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ బాలోత్సవాల్లో వ్యాసరచన, వకృతము, సాంస్కృతిక, చిత్రలేఖనం , సైన్స్ ప్రాజెక్ట్స్, మట్టితో బొమ్మల తయారీ, దేశభక్తి గీతాలు ఇలా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించారని వారన్నారు. అందులో భాగంగా శ్రీ నలంద పాఠశాల కు చెందిన విద్యార్థులు జానపద నృత్యంలో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానము, జూనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానము, చిత్రలేఖనం లో వెంకట వర్షిణి 9వ తరగతి, ద్వితీయ స్థానము, వకృత్వం పోటీలలో జాహిద 5 వ తరగతి ద్వితీయ స్థానము, జూనియర్స్ విభాగంలో రైమ్స్ తెలుగు విభాగానికి శ్రుతిక్ రెడ్డి ప్రథమ స్థానము, యూకేజీ రైమ్స్ ఇంగ్లీష్ విభాగంలో ఎల్కేజీ నుండి అలీఫా సుల్తానా ద్వితీయస్థానంబహుమతులు కైవసం చేసుకు న్నారని వారు తెలిపారు. ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఎం శంకరయ్య విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్, సీల్డ్స్ బహుకరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## గ్రామాభివృద్ధికి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు కృషి చేయాలి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఓబులవారిపల్లిమండలప్రజాపరిషత్ కార్యాల యం నందు ఎంపీపీ చీర్ల నాగమ్మ అధ్యక్షతన సోమవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంనిర్వహించారు.వైసీపీ మండల కన్వీ నర్‌సాయికిషోర్‌రెడ్డిప్రభుత్వంచేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిపనులను వివరిం చారు. ఆయాగ్రామాలఅభివృద్ధికి సర్పంచులు ఎంఎ టీసీలు గ్రామాభివృద్ధికి, పంచాయతీలలో ఉన్న సమస్యలనుఅడిగితెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలనిసర్పంచ్లకు ఎంపీటీసీలకు మం డలకన్వీనర్‌సాయికిషోర్‌రెడ్డి తెలియజేశారు.

## ఘనంగా జాతీయ యువజన ఉత్సవాలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలోజాతీయ యువజన ఉత్సవాల్లో భాగ ంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించు కొనిమైదుకూరు మండలం "శెట్టి వారిపల్లె" జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుస్వామి వివేకా నంద చిత్రపటమానికి పూలమాల సమర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు "అహల్యా భాయ్" మాట్లాడుతూ నరేంద్రనాథ్ దత్త నుండి స్వామి వివేకానంద మారి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకా నంద జన్మిం చిన జనవరి 12న భారతీయులు ప్రతీసంవత్సరంజాతీయ యువ జన దినోత్సవంగా జరుపుకుంటరని, ఈ దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి దాయ కమని అంతేకాకుండా పాశ్చాత్య దేశాలలో అడుగుపెట్టిన మొట్టమొదటి హిందూ సన్యాసి స్వామి వివేకానందనే అని ఆమె అన్నారు. పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కాంపిటీషన్‌నిర్వహించిబహుమతులను అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానిక కడప జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్, గంజికుంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఈశ్వరమ్మ, దీప్తి, వాగ్దాడంశివశంకర్,పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కరపత్రాలు పంపిణీ...



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లి గ్రామం లో సోమవారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జరోషన్న తెలుగు దేశం పార్టీ పరిశీలకులు మండల పార్టీ నాయకులు గ్రామ నాయకుల అధ్వర్యం లో కరపత్రాలు పంచుతూ ప్రజలకు నమస్కారములు పెట్టి ఈసారి సైకిల్ గుర్తుకు ఓటవేసి నారా చంద్రబాబు గారిని మన ముఖ్య మంత్రి గా చేసికోవాలని కోరారు. మనప్రభుత్వం వస్తే ఏ కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందో వివరిస్తూ ప్రచారం చేసినారు.ప్రచారం లోబిజివేముల రామచంద్రారెడ్డి, కనుమర్లపూడి రామసుబ్బారావు, మాజీ మార్కెట్ చైర్మన్ సాధనకారి రంతు, మండల అధ్యక్షుడు జి వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భద్రయ్య, బి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా మొతాది అబ్దుల్, చిన్న ఖజావల్లి, ఉస్సేన్, గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు పుల్లారెడ్డి పల్లె జి సుదర్శనం మండల ముఖ్య నాయకులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు.పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర భవిష్యత్...నందమూరి బాలకృష్ణ

**ప్రొద్దుటూరు ప్రతి నిధి మేజర్‌న్యూస్ :** తండ్రికి తగ్గ తనయుడిగా సినీ, రాజకీయరంగాల్లో తనదైన ముద్ర వేసి,కార్యక్రమంయేదైనా జై బాలయ్యఅనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మన అభిమాననాయకుడు,హిందూపురం శాసన సభ్యుడు, నందమూరి బాలకృష్ణకి ప్రొద్దుటూరు, నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించినస్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు యొక్కపికను హిందూపురంలోని ఆయన కార్యాల యంలో ఎన్.బి.కె.హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు అనంతపురంజగన్‌ఆధ్వర్యంలో శాలువా కప్పి అంద జేసినతెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సి.గుర్రప్ప యాదవ్, కడప పార్లమెంటరీ తెలుగువాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, నియోజకవర్గ సిబియన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి సి.సిద్ధయ్య,నందమూరియువసేవాసమితి కార్యదర్శులు కుండా నాగరాజు, శేఖర్ యాదవ్, తాటి సుధాకర్ యాదవ్,పాల్గొనడంతో ప్రస్తుత రాజకీయపరిణామాల గురించి నందమూరి బాలకృష్ణ చర్చించి రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశంపార్టీ అధికా రంలోకి రావడం చాలా అవసరమని, అందరం కలసికట్టుగా పనిచేసి,తెలుగుదేశంపార్టీమ్యానిఫెస్టోని ప్రజల్లోకి తీ సుకెళ్ళివారికి సరైన రీతిలో అవగాహన కల్పించాలని,ప్రొద్దుటూరునియోజకవర్గంలో తెలుగు దేశంపార్టీవిజయావకాశాలగురించి ఆయన ఆరాతీ యడంతో నియోజకవర్గంలోని తాజా పరిస్థితులు, నాయకులపనితీరు గురించి ఆయనకు వివరించారు.



## జగనన్న ఇచ్చిన మాట తప్పకు..

### – 28 రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దువ్వూరులో 28వ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణం యందు సోమవారం అంగన్వాడీలు 28వ రోజు నిర సనగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు 28వ రోజు కనుక 28 ఆకారంలో వారు కూర్చుని నిరసన తెలిపారు .ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకో లేకపోతే వచ్చే ఎన్నికల్లో నీకు తగిన గుణపాఠం చెబుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు .ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని జగనన్న అని వారు నిలదీశారు. మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.



# పంచాయతీ ప్రజలకు మినరల్ వాటర్

**స్వచ్ఛ తాగునీటి ప్లాంట్ ఏర్పాటుకు స్థలం పరిశీలనలో సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి. అమర్నాథ్ రెడ్డి..**



**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వల్లూరులోని గాంధీ సెంటర్ దగ్గర్లో పాత ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పక్కన నెలకొల్పబోయే స్వచ్ఛ తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని సోమవారం ఆ గ్రామపంచాయతి సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులరెడ్డి, మండల నాయకులు తాడిగొట్ల అమర్నాథ్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ కు సంబంధించిన యంత్రాలు షెడ్డును ఏర్పాటు చేసేందుకు ఈ మేరకు గ్రామపంచాయతిద్వారా ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే వల్లూరు గ్రామ పంచాయతి పరిధిలోని కొత్తపల్లిలో కూడా స్వచ్ఛ తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు, కొత్తపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల, అక్కడ మూడు గ్రామాలకు కొత్తపల్లి తో పాటు లింగాయపల్లి, ఇసుకపల్లికి మినరల్ వాటర్ అందుబాటులో ఉంటుందని అన్నారు, ప్రజలకు స్వచ్ఛ వాటర్ అందించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్, వల్లూరు కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# 10 వ తేదీన శ్రీ కృష్ణాలయములో ముగ్గుల పోటీలు

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్న్యూస్ :** కృష్ణాలయ యాదవ సేవా సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శివాలయం దగ్గరలో ఉన్న సంక్రాంతి పండగ సందర్భంగా శ్రీకృష్ణాలయములో 10 వ తేదీన బుధవారము సాయంత్రము 2-30 నుండి 3-30 వరకు ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ పోటీలో విజేతులైనవారికిప్రథమబహుమతి,ద్వితీయబహుమతి,తృతీయ బహు మతులుగా కృష్ణుని విగ్రహ ప్రతిమ లను అందజేస్తారు. ఈ పోటీలో పాల్గొను వారు వారికి సహాయంగా ఒక వ్యక్తిని తోడుగా ఉంచుకోవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి కూడా ఉండును. ఈ పోటీలో 50 మందిని మాత్రమే అనుమతిస్తారు.అలాగే పోటీలో పాల్గొను వారు వారి పేర్లను ముందుగా నమోదు చేసుకోవలెనని ఆలయ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కార్యదర్శి పొడావుల గండి ఆంజనేయులు యాదవ్ తెలియజేశారు.సంప్రదించవలసిననంబర్లు.9700504134, 9441548717.

# ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్న్యూస్:** సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. స్థానిక పులివెందుల రోడ్డులోని కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్,రాయచోటిబైపాస్‌రోడ్డు,ఎన్టీఆర్‌సర్కిల్,ఆర్ఎన్‌కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపి గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లోఉదయం9నుంచిమధ్యాహ్నం2గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.అలాగేతాళ్లపల్లిసబ్‌స్టేషన్‌పరిధిలోఫీడర్లలో మర మ్మతుల కాంణంగా తాళ్లపల్లి, గిడ్డంగివారిపల్లి, టి వెలమవారిపల్లి గ్రామాల్లో ఉదయం 8.30నుంచిమధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండద న్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల సర్కాంత బూడిద పాలు



**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్డులో స్థానిక ముఖ్య వ్యాపారవేత్త హెల్మెట్ నిసార్ గదులలో ఒక రూమ్ లో నెల క్రితం బాడుగకు సోనీ మట్రేస్ వారు నూతనంగా వ్యాపారం ప్రారంభించిన విషయం అందరికి తెలిసిందే. ఆదివారం నిన్న.రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది.అగ్నిమాపక శాఖకు సమాచారం అందిన వెంటనే స్పందించి అగ్ని ప్రమాదం జరిగిన చోటికి చేరుకొని మంటలు ఆర్పినారు.ఐనను ఏమాత్రం లాభం లేకపోవడంతో బాధితుడి కళ్ళల్లో నీరు కనిపించాయి.ఉన్న సరుకు అంత కాలి బూడిద అయింది. సంబంధిత పై అధికారులు స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

# జగన్ రెడ్డి పాలనలో రైతుకు ఉరి., ఇరిగేషన్ బలి..

**సంక్షోభంలో రాష్ట్రం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతుకు ఉరి తాళ్లు మాత్రమే మిగిలాయని, ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా బలిగొన్నారని.. ఒక నాయకుడి వలన ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతలా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సోమవారం నాడు బత్యాల భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జగన్ రెడ్డి సైకో పాలనపై దుయ్యబట్టారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూసి వేశారని, ఉద్యాన శాఖ రైతులురోడ్డున పడ్డారని, ధాన్యం రైతులు దగాపడ్డారని ఆరోపించారు.పచ్చని రాష్ట్రంలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందని, రైతుల ఆత్మహత్యలలో మూడవ స్థానంలోనూ, రైతు అప్పులలో మొదటి స్థానంలో ఉందని అన్నారు.ధాన్యం కొనేవారు లేరని, డ్రిప్ సబ్సిడీలు రావని, మద్దతు ధర మాటే లేదని, ఇది రైతుల దగా ప్రభుత్వమని అన్నారు. జగన్ రెడ్డి రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్‌నునాశనం చేశాడనిఆరోపించారు. పట్టిసీమను పాతిపెట్టాడని, పోలవరాన్ని గోదావరిలో కలిపాడని, జగన్ రెడ్డికి సాగు కష్టం, నీటి విలువ తెలియదని విమర్శిం చారు. జగన్ రెడ్డి పాలనలో ప్రధాన బాధితులు యువతేనని, డీఎస్సీకు దిక్కు లేదని, పోలీసు ఉద్యోగాలు భర్తీ కాలేదని, టిడిపి ప్రభుత్వం పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం టెర్రరిజం తెచ్చి వాటిని తరిమేశాడని అన్నారు.ఇది సంక్షేమ రాష్ట్రం అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్, పండుగ కానుక,పెళ్ళికానుక,చంద్రన్నభీమా, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు,ఫీజు రియంబర్స్మెంట్, రైతు సబ్సిడీలు, బీసీ, దళిత పథకాలు పూర్తిగా ఎత్తివేసి రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టివేశారని అన్నారు.రాష్ట్రం తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్గా మారాలన్నా, రైతులు, యువత, దళితులు, బీసీలు, మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజలుఅభ్యుదయంపొందాలన్నా తిరిగి చంద్రబాబు నాయుడుఅధికారంలోకి రావాలని రాష్ట్రప్రజలు ముక్తకంఠంతోపలికి వేచి చూస్తున్నారని తెలియజేశారు.కార్యక్రమంలోపలువురుతెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,పదాధికారులు పాల్గొన్నారు.

# ఆకర్షిస్తున్న చారిత్రక పర్యటకం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు**

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆధునిక కాలంలో అన్ని పర్యటక రంగాల్లో చారిత్రక పర్యటకం లక్షలాది మందికి ఆకర్షిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజ నేయులు పేర్కొన్నారు. సోమవారం కళాశాల నందు చారిత్రక అధ్యాపకుడు, రచయిత, పర్యాటక ప్రియుడైన బాలగొండ గంగాధర్ పత్ర సమర్పణ సందర్భంగా ఆయన స్పందించారు. ఈనెల 6,7 తేదిలలో విశాఖలోని డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో 46వ ఆంధ్రప్రదేశ్ వార్షిక సదస్సు కోలాహలంగా జరిగింది. మధ్యయుగ ఆంధ్రప్రదేశ్ చరిత్ర విభాగంలో బాలగొండ గంగాధర్ మధ్యయుగం నాటి చారిత్రక పర్యటకంపై పత్ర సమర్పణ చేశారు. మధ్యయుగంలో ప్రారంభమైన చారిత్రక కట్టడాలు, ఆధ్యాత్మిక కేంద్రాల ప్రాముఖ్యత ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని బాలగొండ గంగాధర్ వివరించారని తెలిపారు.




# జీవో నెంబర్ 2,కాపీలను దగ్ధం చేసిన చేసిన అంగన్వాడీలు

**ఏస్మా లేదు గీస్మా లేదు తగ్గేదేలే అంటున్న అంగన్వాడి కార్యకర్తలు**



**మైదుకూరు మేజర్న్యూస్ :** 28 రోజులుగా అంగన్వాడీల సమ్మె కొనసాగుతాఉంది అందులో భాగంగా గత రెండు రోజులుగా మైదుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు చేపట్టిన రిలే దీక్షలు నేడు రెండో రోజు కూడా కొనసాగాయి.ఈ సందర్భంగా ఎస్మా చట్టం ప్రయోగించి జీవో నెంబర్ రెండు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నీరసంగా జీవో నెంబర్ 2 కాపీలను దగ్ధంచేశారు.ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి,శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా పేరుతో భయపెట్ట ప్రయత్నం చేస్తు0దని 28 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలు ఇటువంటి ఎస్మాలకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.రాబోవు రోజుల్లో అంగన్వాడీల ఆందోళన ఉధృతరూపంలోకి వెళుతుందని వారు హెచ్చరించారు. తక్షణమే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించి జీవోలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసత్యాలను అబద్ధాలు ఆడుతుందని 11 డిమాండ్లలో 10 డిమాండ్లను పరిష్కరించామని పదేపదే చెప్పడం సాధారణ ప్రజానీకాన్ని సైతం మభ్యపెట్టడమేనని వారు తెలిపారు ప్రధానమైన కనీస వేతనం 26వేల రూపాయలు అమలు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేయడం.గ్రాడ్యూటీఅమలు డిమాండ్లను పరిష్కరించకుండా పది డిమాండ్లను పరిష్కరించామని చెప్పడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దిగజారుడుతనానికి పరాకాష్టాన్ని వారు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణంసానుకూలమైన వాతావరణంలో అంగన్వాడీలతో చర్చలు జరిపివారిడిమాండ్లనుపరిష్కరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధనలక్ష్మి, భారతి చెన్నమ్మ, రిజ్వాన ,అనురాధ శ్యామల ,సాయి లక్ష్మి, రామ తులసి లతా, రాధా, రమాదేవి ,లక్ష్మి సీఐటీయూ నాయకులు తామస్ తదితరులు పాల్గొన్నారు.2,వ దీక్షల్లోపుల్లమ్మ, శివ జ్యోతి ,అనిత నాగలక్ష్మి ,ప్రవల్లిక,శ్యామల, శేషమ్మ అరుణకుమారి, అరుణనాగ మునెమ్మ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం వాహనం సుందరయ్య నగర్‌కు రావాలంటూ ధర్నా నిర్వహించిన సిపిఎం



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని సుందరయ్య నగర్ కు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసేరేషన్ బియ్యం పంచే వాహనం రావాలంటూ సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్ఎం షరీఫ్ మాట్లాడుతూ సుందరయ్య నగర్ నందు 120 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని కాలనీలోని ప్రజలందరూ రోజు వారి కూలి చేసుకొని బ్రతికే అత్యంత పేదలని అటువంటివారు రేషన్ బియ్యం పంపిణీ చేసే ప్రతి నెల తమ పనులు మానుకొని శాంతినగర్ లేదా వెంకటసుబ్బయ్య కాలనీ ఇతర కాలనీలకి వెళ్లి నిరీక్షించి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు, ప్రభుత్వం ప్రతి ఇంటి దగ్గరికి వాహనం ద్వారా పంపిణీ చేస్తామని తెలిపిందని కానీ కనీసం 120 కుటుంబాలు ఉంటే కాలనీకి కూడా వాహనం రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే తాసిల్దార్ స్పందించి ప్రతినెల సుందరయ్య నగర్ కు రేషన్ వాహనం వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం తాసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు, అనంతరం తాసిల్దార్ గారు మాట్లాడుతూ ఇకమీదట ప్రతినెల సుందరయ్య నగర్ కు వాహనం వస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్ బాలరాజు,రాజా ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# అభాగ్యులైన వికలాంగులకు చేయూతనిచ్చి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి : సీపీఐ డిమాండ్



**కలసపాడు మేజర్ న్యూస్** : బద్వేల్ పట్టణంలోని దాదాపు 2000 మంది పైబడి విభిన్న ప్రతిభావం తులు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి 5 లక్షల రూపాయలతో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం. వికలాంగుల సంఘం నాయకులతో కలసి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక బద్వేల్ ఆర్డీవో కార్యాలయం నందు ఈఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్నటువంటి సర్వేనెంబర్ 941లో సుమారు 7ఏకరాల ప్రభుత్వ స్థలంలో వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని వారు విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ మాట్లాడుతూగత నాలుగు సంవత్సరాలుగా వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని అధికారులు చుట్టూ తిరిగి నప్పటికీ అధికారులు స్పందించలేదని ఆయన అన్నారు వికలాంగులు నడవలేని స్థితిలో కళ్ళు లేని స్థితిలో చూడలేక నడవలేక కొండలు గుట్టలు తిప్పలు ఎక్కలేని పరిస్థితులు వారిలో చూస్తున్నా మని రోడ్డు మార్గాన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వారి యొక్క ఆర్థిక స్థితిగతులను అధికారులు దృష్టిలో ఉంచుకొని వారికి మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి వికలాంగులతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూ పోరాటం చేసి వారికి ఇళ్ల స్థలాలు పంచుతామని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య సిపిఐ సీనియర్ నాయకులు ఆకా చంద్రశేఖర్ ఎస్ ఏ ఖాదర్బాషా వికలాంగుల సంఘం నాయకులు. పాల్గొనడం జరిగింది..

# అంగన్వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు

**జమ్మలమడుగు మేజర్న్యూస్** : అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని అంగన్వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిపిఎం పార్టీ నూతన పట్టణ కార్యదర్శి ఏసుదాసు స్థానిక ఎన్జీవో లో విలేఖర్లతోఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం 28రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయ మన్నారు. అందుకే అంగన్వాడి వర్కర్స్ పైన ఏస్మా చట్టం జీవో నెంబర్-2 తెచ్చి వారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారనీ అలా చేస్తే అంగన్వాడి వర్కర్స్ చేతిలో ఈ రాష్ట్రంప్రభుత్వం భస్మం అవుతుందని తెలిపారు. అసలే ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం అయినా సమ్మె చేస్తున్నారనిఅంగన్వాడీలపైతప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గంఅన్నారు. 28రోజులుగాకుటుంబాలకు దూరమై రోడ్ల మీదకు వచ్చారని పండుగలు, పబ్బాలుకూడాపస్తులతో గడిచి పోతున్నాయని, సంతోషాలు దూ రమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అయినా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెను కడుగువేసేదిలేదనిప్రభుత్వంతోతాడోపేడోతేల్చుకొని హక్కులు సాధించుకుంటా మనిఅంగన్వాడీలసత్తా చాటుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు దాసరి.విజయ్ వినయ్ కుమార్, నరేంద్ర లు పాల్గొన్నారు.

# చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడి వర్కర్లు

**జమ్మలమడుగు మేజర్న్యూస్** : రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ధర్నాలో చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని అంగన్వాడి యూనియన్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జమ్మల మడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మరియు యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు చేతులకు సంకెళు వేసి నిరసనలోనూ ఆపాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చేతులకు సంకెళ్ళ వేసుకుని మరి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకుఇచ్చినహామీలలో భాగంగా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తాము చేస్తున్న కష్టానికి జీతాలు పెంచాలని తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని వారు పత్రికా ముఖంగా కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుమంచాలపుష్పరాజు మాట్లాడుతూ వెట్టి చాకిరి చేయించు కుంటూ రాష్ట్ర ప్రభుత్వం వారిపై ఎస్మా ప్రయోగిం చడం మొండివై వ్యవహరించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు జమ్మలమడుగు అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, జమ్మలమడుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల పుష్పరాజు, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలు చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# ఆరోగ్యశ్రీ కాదు అనారోగ్యానికి వరం



మాట్లాడుతున్న పాముల బ్రహ్మానంద రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : వైఎస్ఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ కార్డులు కాస్త అనారోగ్య వరం కార్డులుగా మారాయి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాముల బ్రహ్మానంద రెడ్డి అన్నారు సోమవారం బి ఆర్ రెసిడెన్సి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా వైద్యం ఎక్కడ చేయడం లేదు పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఉద్దేశంతో 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి సమర్థవంతంగా నిర్వహించింది ప్రస్తుతం వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం అందించే హాస్పిటలకు పాత బకాయిలను విడుదలచేయకపోవడంతోహాస్పిటల్స్ యాజ మాన్యం ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం చేయడం మానేశారు కానీ ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షలకు పెంచితే లాభం ఏంటి అని ప్రశ్నిం చారు జగనన్న సురక్ష పథకం ద్వారా ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వైద్యం అందించామని అనడం వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని అన్నారు ఇప్పుడు ఉన్న దానికి దిక్కు లేకుండా పోయిందని 25 లక్షల కు పెంచి కూడా లాభమేంటిని ఆయన అన్నారు అమ్మకు అన్నం పెట్టని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయించినట్లు ఉందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నప్పటికీ ఎంతమంది లబ్ధి పొందారు అని ప్రభుత్వం ఎక్కడ కూడా లబ్ధి పొందినట్లు చెప్పడం లేదని అన్నారు ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి నిర్మాణాత్మకమైనఆచరణ సాధ్యమైన కార్యక్రమాలు చేపట్టి పేదలకు ఆరోగ్యశ్రీ కార్డులు ఉపయోగ పడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# సింహాద్రిపురం పాలిటెక్నిక్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** : ఈనెల నాలుగో తేదీ నుండి ఆరవ తేదీ వరకు అనంత పురంలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్లో సింహాద్రి పురం పాలిటెక్నిక్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి సి.నాగరాణి ఐఏఎస్ ముఖ్యఅతిథిగాహాజరయ్యి ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి 13 జిల్లాల నుండి 1500 మంది పైగా బాల బాలికలు హాజరయ్యారు. సి.కార్తీక్ రెడ్డి సెకండ్ ఇయర్ కంప్యూటర్స్ బ్రాంచ్ చదువు తున్న ఇతను సౌత్ ఇండియా వాలీబాల్ టీం కు సెలెక్ట్ అయ్యాడు ఏ.మణికంఠ థర్డ్ ఇయర్ కంప్యూటర్స్ బ్రాంచ్ చదువుతున్న ఇతను స్టేట్ సెకండ్ ప్రైస్ ఇన్ త్రిపుల్ జంప్ సాధించాడు.ఈ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు రూరల్ ప్రాంతం నుండి వచ్చినప్పటికీ ప్రతిభ చూపించినందుకు విద్యార్థులను కమి షనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఇద్దరు విద్యార్థులు మార్చి నెలలో బెంగళూరు లో జరగబోయే సౌత్ ఇండియన్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ కు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కె తాతాజీ, హెచ్ ఓ డి లు డాక్టర్ ఏ శివశంకర్, ఏ త్రినాథ్, ఇన్చార్జి పి.డి సి జగన్మోహన్ రెడ్డి కళాశాల సిబ్బంది వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# చిన్న సింగన పల్లెలో 12,14వ తేదీ గజ పూజ కార్యక్రమం

– గురువులు రామచంద్రుడు, నాగార్జున

**దువ్వూరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో ఈనెల 12వ తేదీ మరియు 14వ తేదీ మహిళలు చే కోలాటం గజపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. జైశ్రీరామ్ కోలాట గురువులు నేర్పిన మహిళల కోలాటం చిన్న సింగనపల్లి గ్రామంలో గత 3 నెలల నుంచి రెండు బృందాలుగా మహిళలకు కోలాటం నేర్పించారు. ఈ సందర్భంగా సోమవారము కోలాటం గురువులు రామచంద్రయ్య, నాగార్జునలు మాట్లాడుతూ కోలాటం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కోలాటం అనగా పురాతన కళలను గుర్తు చేస్తూ మన హిందూ సాంప్రదాయ పద్ధతులను, కట్టు, బొట్టు మన ధర్మాన్ని తెలియ జేస్తూప్రజలను మేల్కొనపడడమే, ఈ కోలాటంయొక్కసారాంశంఅని తెలి పారు. ఇలా గత మూడు నెలల నుంచి శ్రీ శ్రీ రామ మహిళా కోలాట బృందం, శ్రీ వెంకటేశ్వర మహిళా కోలాట బృందం పెద్ద ఎత్తున మహిళలు నేర్చుకున్నారు. కోలాటం నేర్చుకోవడం పూర్తయిన సందర్భంగా ఈనెల 12వ తేదీశ్రీశ్రీరామకోలాట మహిళా బృందం వారు, అలాగే 14వ తేదీ శ్రీ వెంకటేశ్వర మహిళా కోలాటం బృందం వారు గజ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురువులు, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. 12వతేదీసాయంత్రం5:30నిమిషాల ను ంచి కోలాటం గజ పూజ కార్యక్రమం జరుగు రని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. కోలాటం వేసి ప్రదేశంలోరంగురంగులవిద్యుత్ దీపాలతో అలంక రిస్తారు.కావునమండలంలోనికోలాటం అభి మాను లు,చుట్టుపక్కలగ్రామప్రజలుహాజరుకావాలని చిన్న సింగన పల్లె గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.




కోలాటం వేసేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం( ఫైల్ ఫోటో)

# సమస్యలు పరిష్కరించుకోకుండా సమ్మె విరమించలేం : 27వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

**పులివెందుల మేజర్న్యూస్** : సమస్యలు పరిష్కరించుకోకుండా మాపై ఏమి ప్రయోగించిన సమ్మెను విరమించ పోమని అంగన్వాడి కార్య కర్తలు, ఆయాలు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభించి 27రోజులు అయిన సందర్భంగా గురువారం పులివెందుల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికా రులు ఎంత బెదిరించినా తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్య కర్తలు,ఆయాలు పాల్గొన్నారు.



# మున్సిపల్ సమ్మెను అణచివేయాలని చూస్తున్న వైకాపా ప్రభుత్వం

– టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం,షాజహాన్ బాషా ఆరోపణ





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా న్యాయమైన సమస్యల కోసం మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తుంటే,సమ్మెను పరిష్కరించాల్సింది పోయి వైసీపీ సర్కార్ మరింత మున్సిపల్ కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని టిడిపి రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం,మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 45 వేల మంది మున్సిపల్ కార్మికులు శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని మున్సిపల్ కార్మికుల సమ్మెను ఓర్వలేని ప్రభుత్వం రాజమండ్రి పరిధిలో నిడదవోలు,రామచంద్రపురం మున్సిపల్ కార్మికులకు అధికారులచే షోకాజ్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూస్తున్నారన్నారు.చదువులేని కార్మికులని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భయపెట్టాలనుకోవడం అవివేకం అన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన వాగ్దానం మేరకు పర్మినెంట్ అంశం అమలు చేయమంటే సాధ్యం కాదని,బేసిక్ రూ.20 వేలు కరువు భత్యం,పెండింగులోని సరౌండింగ్ లీవుల ఎంక్యాష మెంట్ విడుదలపై కుదర దని కరాఖండిగా ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు.కార్మికులకున్న ఏకైక ఆయుధం సమ్మెనని అందుకే పనిముట్లు ప్రక్కన పెట్టి సమ్మె చేస్తున్నామని వెంటనే ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలన్నారు.32 సంవత్సరాలు పనిచేసిన మున్సిపల్ కార్మికునికి గ్రాట్యూటీ ఇమ్మని జేఏసీ అడుగుతుంటే జగన్ తన సొంత ఆస్తి అడుగుతున్నట్లు కుదరదానడం దారుణమన్నారు. కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.50 లక్షల స్వతరమే విడుదల చేయాలన్నారు.దాదాపు 30 మంది మరణించిన కార్మిక కుటుంబ సభ్యులకు వారికి పనులు కల్పించమని 18 నెలలుగా అడుగుతుంటే ఆప్కాస్‌లో ఇంతవరకు చేర్చక పోవడం అన్యాయమన్నారు.కార్యక్రమంలోసీడ్‌మల్లికార్జున నాయుడు, పఠాన్ ఖాదర్ ఖాన్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధానకార్యదర్శివర్రిసురేష్ కుమార్, ఏఐటీయూసీనాయకులుతిరుమల, నాగరాజు, పృథ్వి, వాసు,మధు,భాగ్యలక్ష్మి,ఇంద్రాణి,కార్మికులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ విడుదల చేయమంటే అక్రమ ముందస్తు నోటీసుల

మెగా డీఎస్సీ విడుదల చేయాలని ఛలో ముఖ్యమంత్రి కార్యాలయం వెళ్ళ కుండా అక్రమ ముందస్తు నోటీస్ ఇవ్వడం దారుణం

అక్రమ ముందస్తు నోటీసులతో ఉద్యమాలను ఆపలేరు – డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీ విడుదల చేయమంటే అక్రమ అరెస్టులారాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల చేయాలని డివైఎఫ్ఐ నాయకులను అక్రమ ముందస్తు నోటీసులు అరెస్టులు చేయడాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో పాదయాత్ర లో ఏటా డిఎస్సీ విడుదల చేస్తామని హామీ ఇచ్చి గడిచిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. ఇంతకీ డిఎస్సీ విడుదల చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రికి లేదు అన్నారు.నిరుద్యోగులు డిఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టుకొని కోచింగ్ లు తీసుకుంటున్నారు అన్నారు.ఉద్యోగాలు రాక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అన్నారు.డిఎస్సీ విడుదల చేయాలని అడిగితే అక్రమంగా నోటీస్ లు ఇవ్వడం దారుణం అన్నారు.రానున్నది ఎన్నికల కాలం అని నిరుద్యోగులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తక్షణమే 25000 పోస్టులలో మెగా డిఎస్సీ విడదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన మహారాజ శ్యామల చండీహెూమం



– హాజరైన టిడిపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దార్శనికుడు,నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలనే గొప్ప సంకల్పంతో తంబళ్లపల్లె నియోజకవర్గం తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు అధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు మూడు రోజులు పాటు నిర్వహించిన శ్రీదశమహావిద్య సమేత మహారాజ శ్యామల చండీహెూమం దిగ్విజయంగా ముగిసింది.చివరి రోజైన సోమవారం ఈ హెూమంలో టిడిపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,నాదెండ్ల విద్యాసాగర్,సీడ్ మల్లికార్జున నాయుడు,నాగూర్ వలి,షంషీర్, పఠాన్ ఖాదర్ ఖాన్,గిరీష్ కుమార్,వేమయ్య తదితరులు పాల్గొన్నారు.ముందుగా సుగవాసి బాలసుబ్రమణ్యంకు కట్టా దొరస్వామి నాయుడు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కట్టా దొరస్వామి నాయుడు పూర్తిచేసిన మహారాజశ్యామల చండీ హెూమం ఎంతో మహెూన్నతమైందని కితాబునిచ్చారు.ఈ హెూమం తెలుగుదేశం పార్టీ గెలుపునకు బీజం వేస్తుందని ఆయన స్పష్టం చేశాడు.ఇంత పవిత్రమైన హెూమంలో తాను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అనంతరం కట్టా దొరస్వామి నాయుడు మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రసిద్ధిగాంచిన వేద పండితుల ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ఏపీకి మరోసారి ముఖ్యమంత్రి కావాలని మహారాజ శ్యామల చండీహెూమం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో యాగం దిగ్విజయంగా ముగిసిందని,ఈ హెూమ ఫలితంతో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.ఈ హెూమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఈ హెూమం తెలుగుదేశం పార్టీలో నూతనోత్తేజాన్ని నింపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లంకిపల్లి జయచంద్ర నాయుడు,కట్టా విజయ్ నాయుడు,షేక్ అజీజ్,ఈపూరి చంద్రబాబు నాయుడు,ఐటిడిపి స్టేట్ కో–ఆర్డినేటర్ ధనేకుల మల్లి టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై సీఎస్ఈ విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

– మిట్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సోమవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు సోషల్ ఇన్ఫర్మేషన్ నెట్వర్క్ – డేటా ఎనాలిసిస్ అండ్ విసువలైజషన్ అను అంశంపై అవగహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్.రాజకుమార్,స్కూల్ ఆఫ్ కంప్యూటర్ ఇంజనీరింగ్,వెల్లూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ,వెల్లూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు సోషల్ మీడియాతో ఉన్న అనుబంధం మనం మాటల్లో చెప్పలేనిధి అని చెప్పవచ్చు.ప్రతిక్షణాన్నీ ప్రతి సందర్భాన్నీఒడిసిపట్టుకుని,పోస్ట్ చేయ డానికిఆసక్తిచూపుతారు.ఇక స్మార్ట్ ఫోన్లు చేతిలోకి వచ్చాక క్షణక్షణం అప్‌డేట్లుచూడటం ఓ అలవాటుగా మారిపోయింది.అందులో ముఖ్యంగా ఫేస్‌బుక్,వాట్సాప్,యుట్యూబ్,ఇన్స్టాగ్రామ్ మొదలైన ఎన్నో ప్లాట్ ఫారంలు మనకు అందుబాటులో ఉన్నాయనీ, వాటిని మన కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు వాటి గురుంచి తెలుసుకొని అవగాహన పెంచుకోవాల న్నారు.డేటా ఎనాలిసిస్ మనకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. పరిశోధనలు చేయడానికి డేటా మనకు అవసరం.ఆ డేటాకు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేయకుండా,రియల్ గా డేటా సెకరించడం ఎంతో ముఖ్యమన్నారు.జబ రెఫ్ టూల్‌లో అనేక పరిశోధనలు కు సంబంధించిన డేటాఉందనివాటిద్వారాసమాచారం సేకరించ వచ్చు నన్నారు.డేటా విసులైజషన్ కు సోక్ నెట్ వీ అను టూల్‌నువాడుతామనిదానిగురించి విద్యా ర్థులకు అధ్యాపకులకువివరించారు.కళాశాలసి.ఎస్. ఈ విభాగాధిపతిడాక్టర్ఆర్.కల్పన,కో–ఆర్డినేటం డాక్టర్ ఎస్.సత్యయం.ఎస్.పిదుర్గారావులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు- వ్యాసరచన పోటీలు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సంస్థ పులివెందుల ఆధ్వర్యాన సత్రంబడి ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కు నైతిక విలువలు మరియు మానవత విలువల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి పైల్లు మరియు మెమెంటోలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహూకరిం చడము జరిగింది.మానవత చైర్మన్ డివి. కొండారెడ్డి, సెక్రటరీ జి.చంద్రశేఖరెడ్డి,డైరెక్టరు యస్ విశ్వనాథరెడ్డి ,కోశాధికారి బండి.హరిశ్చంద్రారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** నాటు సార విక్రయిస్తున్న నిందితున్ని నిమ్మనపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబందించి ఎస్సై రామకృష్ణ కథనంమేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని బండ్లపై గ్రామం వద్ద నాటు సారాయి అమ్ముతున్న దొర బాబు(44) వెంకటరమణ అనే వ్యక్తిని అదు పులోకి తీసుకుని, అతని వద్ద నుండి 15లీటర్ల నాటు సారా సీజ్ చేసి నిందితున్ని పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగిందని చెప్పారు. విచా రణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

# రాయచోటి ట్రాఫిక్ సిఐగా మహబూబ్ బాషా



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంమైన రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రథమ సిఐగా షేక్ మహబూబ్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు. ఈయన గతంలో మదనపల్లె వన్ టౌన్ సీఐగా,కడపలో, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఎ) హైదరాబాద్, ఏపీ ఇంటిలిజెన్స్ హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఆయన పనిచేసారు.

# చంద్రబాబు తప్పులు చేయలేదని ఇప్పటికీ ఏ కోర్టు చెప్పలేదు

-మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టారు,ఎఅనారోగ్య కారణాలు చెప్పి బెల్ పై బయటికి వచ్చారు -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** బద్వేల్‌లో సోమవారం జరిగిన సామాజిక దిగ్విజయంగా విజయవంతంగా జరిగింది సాధికారిక బస్సు యాత్ర తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడువి అన్ని నాటకాలని రాష్ట్ర మంత్రి నారాయణస్వామి దుయ్యబట్టారు సోమవారం బద్వేల్ లో జరిగిన సామాజిక సాధికారికత బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రి నారాయణస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక తప్పులు చేశారు ఆ తప్పులు కప్పిపుచ్చుకోనేందుకు అనేక నాటకాలు వేస్తున్నారు ఇప్పటివరకు చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ఏ ఒక్క కోర్టు కూడా చెప్పలేదు ఆరోగ్య కారణాలు సాకుగా చూపించి బెయిల్ పై బయట తిరుగుతున్నారు చంద్రబాబును నమ్మిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్లు చరిత్రలో లేదు నాకు 45 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ప్రజలకు చేసిందంటూ ఏమీ లేదని ఆయన ఆరోపించారు చంద్రబాబు జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత బాబు గ్రాఫ్ బాగా పెరిగిందని తెలుగుదేశం పార్టీకి భారీ స్థాయిలో ఓట్లు వస్తాయని ప్రజలు అనుకోవడం కేవలం అద్భుత కల్పన అని మంత్రి నారాయణస్వామి దుయ్యబట్టారు చంద్రబాబుకు ప్రతి రాజకీయ పార్టీలో కోవర్ట్ లు ఉన్నారని వైసీపీలో కూడా చంద్రబాబు కోవర్టులు ఉన్నట్లు మంత్రి తెలిపారు జగన్మోహన్ రెడ్డి సమర్థులు కాబట్టి తమ పార్టీలో ఉన్న కోవర్టు లను ఎప్పటికి అప్పుడు గుర్తించి వారిని దూరంగా ఉంచుతున్నట్లు తెలిపారు మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టింది చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి పాలన లోనేఅన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతున్నట్లు తెలిపారు జరగబోయే ఎన్నికల్లో నమ్మకస్తులు సమర్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ టికెట్లు ఇవ్వాలని కోరారు జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను ప్రేమిస్తాడని తెలిపారు పేద ప్రజల సంక్షేమం కోసం అర్హులైన వారికి నేరుగా వారి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు మాట తప్పడం మడమ తిప్పడంజగన్మోహన్ రెడ్డికి చేతకాదు అన్నారు మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నవరత్నాలు కచ్చితంగా అమ్మలు పరుస్తున్నట్లు తెలిపారు మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి భగవద్గీత కురాన్ బైబిల్ లాగా ప్రార్థిస్తారని తెలిపారు తెలుగుదేశం పార్టీ హయాంలో అర్హులు కూడా సరైన న్యాయం జరగలేదని ఆరోపించారు చంద్రబాబు నాయుడును నమ్మితే అదో గతి అని ఆరోపించారు సామాజిక న్యాయం ఒక్క జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యం అవుతుందని ఆయన తెలిపారు ఇంకా పలు విషయాల గురించి మంత్రి నారాయణస్వామి మాట్లాడారు విలేకరుల సమావేశంలో వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా కడప మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీలు ఇషాక్ భాష రమేష్ యాదవ్ కూడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి సగర సంగం చైర్మన్ రమణమ్మ గిద్దలూరు పరిశీలకులు బంగారు సీనయ్య బద్వేలు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాయి కృష్ణ గోపవరం మండల మాజీ అధ్యక్షురాలు సరస్వతి పాల్గొన్నారు.

## ఎస్మా చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో 28వ రోజున సమ్మెలోబాగంగా ఎస్మా చట్టం నెంబరం2 ను అంగన్వాడీలపైన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జారీ చేయడంతో పెద్ద ఎత్తున అంగన్వాడీలు తాసిల్దార్ కార్యాలయం నుంచి నల్ల బెన్నూలతో ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ వరకు వచ్చి అక్కడ నుంచి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్లో మానవహారంచేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎస్మా చట్టం గురించి ఏమీ తెలియదని ఎద్దేవాచేశారు ఎస్మా చట్టము గురించి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యాయనంచేసి చదివినాడో లేదో అర్థం కాలేదని వారు అన్నారు గౌరవం వేతనం పొందే వారికి ఎస్మా చట్టం వర్తిస్తుందా అని మేము ప్రశ్నిస్తున్నామన్నావారు. జీవో నెంబర్ 2 ను వెంటనే ఉపసంహరిం చుకోవాలని లేని పక్షం అయితే తమిళనాడులో జయలలిత కు పట్టిన గతే పడుతుందని వారు అన్నారు గతంలో చంద్రబాబు నాయుడు కూడా గుర్రాలతో బాసవవాయులతో చేసినటువంటి తప్పును మరల జగన్ చేస్తున్నాడని ఇది ఆయన కుర్చీకే ఎగనాగము వారన్నారు 28 రోజులుగా అంగన్వాడీలు తమకు జీతం పెంచండి ,పింఛన్ సౌకర్యం కల్పించండి ,రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించండి అంటూ సమ్మె చేస్తావుంటే సమ్మె టెంట్ దగ్గరకు వాళ్ల దగ్గరికి ఎవరు కూడా రాకుండా భయాందోళనకు ఎస్మా చట్టం ఉపయోగించడం ఎంత దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం కల్పించాలని వారిపై ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకొని లేనిపక్షంలో దేశవ్యాప్త సమ్మెలోకి వెళ్తామని వారు హెచ్చ రించారుఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిన్నయ్య సిఐటియుజిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరీ వినోద పోరుమామిళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరిమ్మ జ్యోతిమ్మ అంజనాదేవి విజయ లక్ష్మీదేవి రమాదేవి అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మదనపల్లి జిల్లా సాకారం

టిడిపి రాజంపేట పార్లమెంటు అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్ని సౌకర్యాలు కలిగిన మదనపల్లిని జిల్లా కేంద్రంగా చేయాలని గతంలో బి.కొత్తకోటలో సమావేశం ఏర్పాటు చేసినందుకు పోలీస్ యాక్ట్ ధిక్కరించారని మదనపల్లె అఖిలపక్ష నాయకులపైన బి.కొత్తకోట పోలీసులు కేసు పెట్టినందున మదనపల్లె కోర్టుకు సోమవారం జేఏసీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు మదనపల్లి జిల్లా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని,త్వరలో తెలుగుదేశం-జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని,గతంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన మేరకు మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటి స్తామని,తద్వారా ప్రజల చిరకాల ఆకాంక్షల నెరవేరుస్తామన్నారు.అదేవిధంగా నిన్న అనంతపురం జిల్లా పాల్తూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్త వైసీపీ జెండా చింపివేశాడనే చిన్న కారణంతో బట్టలూడదీసి చంద్రమోహనను పోలీస్ స్టేషనులోనే ఊరేగించిన సంఘటన సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. పోలీసులకు కోర్టు ఉత్తర్వులు లేకుండా శిక్షించే అధికారం లేదని,పోలీసులు నేరుగా శిక్షలు అమలు చేస్తే ఇక కోర్టుల అవసరమేముంటుంద న్నారు. పోలీసుల మీద ముఖ్యంగా ఆ స్టేషన్ ఎస్ఐ మీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొంతమంది పోలీస్ అధికారుల వలన మొత్తం పోలీసు వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని,ఇటువంటి పోలీసులను పోలీసు సంఘాలే నియంత్రించాలని వీరు తీరు మారకపోతే వచ్చే తెలుగుదేశం ప్రభుత్వం తగినచర్యలు తీసుకుని వీరిని శిక్షిస్తుందన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలజోలికొస్తేతాముఉపేక్షించమనితీవ్రంగాహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, పార్లమెంట్ బీసీ అధ్యక్షులు సురేంద్ర యాదవ్,గుత్తికొండ త్యాగరాజు,పిటిఎం శివప్రసాద్,రమణారెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీటీఎఫ్ డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఏపీటీఎఫ్ డైరీ,క్యాలండరును కురబలకోట యందుసోమవారం మండల విద్యాశాఖ అధికారులు ద్వారకనాథ, శ్రీనివాసులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు త్రివేణి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షుడు జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ అను ఉపాధ్యాయ సంఘం 1947లో స్థాపించి ఉపాధ్యాయ హక్కుల కోసం అనేక పోరాటాలు,ఉద్యమాలు చేసిందని ఆ ఫలితాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు.మిగిలిన ఉపాధ్యాయ సంఘాలకు ఏపీటీఎఫ్ తల్లి లాంటిదని స్పష్టం చేశారు.భవిష్యత్తులోను ఉపాధ్యాయ హక్కుల కోసం,విద్యా సమస్యల కోసం ఎప్పుడు ఏపీటీఎఫ్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు.డీఏ బకాయిలు,పీఆర్ సీ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.30 శాతం ఐఆర్ ను,మిగిలిన డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు శివ,సాంబశివ,మునిరత్నం,గణేష్ భూపతి,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## శరీర దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదం

జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** క్రీడలు ఆడటం వల్ల శరీర దేహ దారుఢ్యానికి అవి ఎంతగానో దోహద పడతాయని జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, ఉప మండ లాధ్య క్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి లు అన్నారు. సిద్దవటం మండలంలోని పార్వతీపురం గ్రామ సమీపంలో ఉన్న ఆట స్థలంలో సంక్రాంతి సంభరాల్లో భాగంగా సోమవారం నిర్వాహకులు వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, మేడా బ్రదర్స్ ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటు పోటీలను సోమవారం జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి లు ప్రారంభించారు. మందుగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తరువాత ఇరుజట్ల కెప్టెన్ల వద్ద నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి టాస్ వేశారు. అనంతరం వారు క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటుగా దేహ ధారుఢ్యాని పెంపొందించుకోవచ్చునన్నారు. అలాగే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని వారు సూచించారు. నిర్వాహకులు వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ క్రీడా కారులు సామారస్యంగా ఆడుకోవాలని రాజంపేట ఎంఎల్ఏ పుట్టినరోజు వేడుకలలోగా క్రికెట్ పోటీలను పూర్తి చేసి బహుమతులను అందజేస్తామని తెలిపారు. మాధవరం -1 సర్పంచ్ జానకిరామయ్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య, వైఎస్ఆర్సీపీ నాయకులు కె.వి. సుబ్బయ్య,మేకపాటిసుబ్బారెడ్డి,జ్యోతివెంకటసుబ్బారెడ్డి, అరవ నారాయణరెడ్డి, నిమ్మకాయలప్రసాద్‌రెడ్డి,కె.వి.సుబ్బారెడ్డి,ఎల్లారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.





## ఎస్మ చట్టం ప్రయోగిస్తే భయపడేది లేదు.. అంగన్వాడి కార్యకర్తలు..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో సోమవారం వర్షం సైతం లెక్కచేయకుండా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యల సాధన కోసం తమ సమ్మెను కొనసాగిస్తూ ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాలయం నుండి వర్షం కురుస్తున్న గొడుగులతో ర్యాలీగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిలోని క్రాస్ రోడ్లో తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 27 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేస్తున్న పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మ చట్టం ప్రయోగిస్తే భయపడేది లేదని ఎన్ని చట్టాలు తెచ్చినా తమ సమస్యలు పరిష్కారం కోసం తమ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.

# అప్రజాస్వామిక నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించండి




ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలో జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు ) ఆంధ్ర ప్రదేశ్ 9వ రాష్ట్ర మహాసభలో రెండో రోజున, 2020 నూతన జాతీయ విద్యా విధానం విద్యా రంగంపై ప్రభావం అనే అంశంపై సెమినార్ జరిగింది, ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ పాలకపార్టీలు అప్రజాస్వామిక విధానలకు పాల్పడే వెసుబాటును 2020 నూతన విద్యావిధానం కల్పిస్తోందనీ ఈ విద్యా విధానంలో రాజ్యాంగ విలువలుగా వున్న సోషలిజం సెక్యులరిజం అన్న పదాలకు కూడా స్థానం దక్కలేదనీ ఈ విధానం ఫ్లెక్సిబిలిటీ పేరుతో చట్టబద్ధ పాలనకు చరమగీతాన్ని పాడుతుందనీ దుర్మార్గమైన ఈ విధానాన్ని తిరస్కరించాలనీ డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా విధానం ద్వారా విద్యవ్యాపారాన్నీ అధికార కేంద్రీకరణను, పెంచి పోషించే తన దుర్మార్గ వైఖరిని కేంద్ర ప్రభుత్వం బహిర్గత పరిచిందని అన్నారు. ఈ విద్యా విధానం విద్యార్థుల ప్రవేశాలలోనూ ప్రభుత్వ విద్యా సంస్థలలోనూ ఉద్యోగావకాశాలలోనూ రిజర్వేషన్లను నిరాకరిస్తోందనీ పదోన్నతులలో సీనియారిటీనీ చివరికి విద్యార్హతలను సైతం పక్కనపెట్టి అధికారులు ఇష్టారాజ్యంగా పదోన్నతులను ఇచ్చుకునే పరిస్థితిని కల్పిస్తుందన్నారు. ప్రొబేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి పనితీరు ఆధారంగా రెగ్యులరైజ్ చేయడం, పనితీరు ఆధారంగా పదోన్నతిని కల్పించచడం వంటి అశాస్త్రీయ విధానాలు నూతన విద్యా విధానంలో ఉన్నాయన్నారు, 2020 నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మానవ వనరులు పుష్కలంగా ఉన్న భారతదేశంలో 25 శాతం యువతతో నవ యవ్వనంతో ఉన్న యువతకు ఆధునిక విద్య సార్వ తిగా నాణ్యమైన పాఠశాల విద్య అందించాల్సిన కర్తవ్యం ప్రభుత్వంపై ఉంది అన్నారు, పాఠశాల విద్య కానీ ఉన్నత విద్యలో సాంకేతిక ఆధునిక పరిణామాలు పరిశోధన స్థాయిలని పెంపొందిం చాల్సిన అవసరం ఉంది తద్వారా బాధ్యతయుతమైన రేపటి పౌరులు తయారు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కానీ కేంద్ర ప్రభుత్వము నియంత ధోరణితో ప్రైవేటు కార్పొరేటు వ్యవస్థలకు అనుకూలంగా ఈరోజు 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ విధానం వల్ల ప్రభుత్వ విద్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు దూరం అవటానికి అవకాశం ఉందని భారతదేశంలో చాలా రాష్ట్రాలు వ్యతిరేకించిన కూడా కరోనా సమయంలో ఎవరితో చర్చించకుండా ఎవరు అనుమతి లేకుండా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు, భవిష్యత్తులో పేద మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండటానికి పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, గుంటూరు జిల్లా అధ్యక్షులు రాజు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అవినాష్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మునిరెడ్డి కర్నూలు జిల్లా అధ్యక్షులు మణికంఠ సత్య సాయి జిల్లా అధ్యక్షులు చరణ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులుక్రిష్ణ రెడ్డి ,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వంశీ అనంతపురం జిల్లా అధ్యక్షులు భీమేష్,కడప జిల్లా కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, కడప నగర అధ్యక్షులు హరిబాబు స్థానిక నాయకత్వం పాల్గొన్నారు..

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం:పుత్తా నరసింహారెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరుకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విచ్చేసిన పుత్తా నరసింహరెడ్డికి మండల,స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం టీడీపి నాయకులతో కలిసి మైనార్టీ కాలనీ,ఎస్సి కాలనీలల్లో పర్యటించి ప్రజలకు టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరించి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే టిడిపి అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాల గురించి వివరించి బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అయన ప్రజలతో మాట్లాడుతూఒక్క పక్క అభివృద్ధి మరో పక్క సంక్షేమం అమలు చేయగల సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు.వైసీపీ పాలనలో రాష్ట్ర సర్వనాశనమైందని,పేద ప్రజలపైజగన్అదనపు భారాలు మోపారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీడీపీమండలఅధ్యక్షులువిజయభాస్కర్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి,షబ్బీర్ హుస్సేన్, కుంచం రామకృష్ణ రెడ్డి, ఓబుల్ రెడ్డి,వేల్పుల సుబ్రహ్మణ్యం, యమల మణికంఠ,చెన్నయ్య,రాంప్రసాద్,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## చిట్వేలి రాపూరు సరిహద్దులో బస్సును ఢీకొన్న కారు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ సరిహద్దు ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారుతుంది ఇటీవల వరుస ప్రమాదాలతో ఈ ప్రాంతం వార్తల్లో నిలుస్తున్న విషయం పాఠకులకు విద్యుత్మే వాహనం కొండను ఢీకొని దాదాపు కొంత మంది మరణించిన సందర్భం మర్చిపోకముందే మరి ఒక ఎండు మిరపకాయల లారీ లోయలో పడిపోవడంతో మండల ప్రజలు ఊపిరి బిగపట్టుకుని గమనించారు దురదృష్ట వాసితూ ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడం ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఇలాంటి సందర్భాలు మరవకముందే నేడు బస్సు కారు ఢీకొనడంతో డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం ఎదురుగా వాహనం వస్తున్నప్పుడు బలుపు ప్రాంతాలలో హారన్ ఇవ్వకపోవడం లాంటి సందర్భాలు ప్రమాదాలకు కారణాలుగా నిలుస్తున్నాయి ఇలాంటి విషయాల పైన సంబంధిత అధికారులు కచ్చితంగా డ్రైవర్లకు ఆదేశాలు జారీ చేయాలని లేని పక్షంలో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఇటీవల జరిగిన రెండు ప్రమా దాలలోనూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం ప్రయాణికుల చేసుకున్న అదృష్టమని చెప్పాలి రవాణా శాఖ కచ్చితంగా డ్రైవర్లను రూల్స్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో మరెన్నో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసివైసీపీ నే గెలిపించాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల సంక్షేమానికి రానున్న ఎన్నికలలో తిరిగి వైసీపీ నే గెలిపించాలని 40వ వార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ తెలిపారు. సోమవారం స్థానిక40 వార్డు లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మి దేవి తో కలిసి ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్ కృషి చేశారని వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతి కోసం నవరత్నాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. వార్డులో అభివృద్ధి జరిగి వుంటే, ప్రతి ఒక్కరికీ లబ్ధి జరిగి వుంటే తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు రావులకొల్లు నాగేంద్ర, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు సామాజిక సాధికార యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** బద్వేలు శాసనసభ్యులు దాసరి సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ల ఆధ్వర్యంలో బద్వేలులో సోమవారం సామాజిక సాధికార యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, బద్వేలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద సంక్షేమం లోనే కాకుండా రాజకీయంగా బీసీలకు జగనన్న ఇచ్చిన ప్రాధాన్యతను గురించి వివరించారు.

# వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

– ఎంపి అవినాష్, తనపై అసత్య ఆరోపణలు హాస్యాస్పదం.. – వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గిడ్డంగివారిపల్లి మిని రిజర్వాయర్ (చెరువు)పనుల్లో రూ.100 కోట్లు అవినీతి జరిగిందని మాజీఎమ్మెల్సీ బిటెక్ రవి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఇప్పటి వరకు రిజర్వాయర్ పనులు సుమారు రూ.70 కోట్ల మేర జరిగాయన్నారు. మిగిలిన పనులు అటవీశాఖ నుంచి క్లియరెన్స్ రాక ఆ పనులు నిలిచిపోయినట్లు వెల్లడించారు. అయితే బిటెక్ రవి వేంపల్లెకు వచ్చిన ప్రతిసారీ అదేపనిగా వైకాపా ప్రభుత్వం, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, తనపైన లేనిపోని ఆరో పణలు చేస్తున్నారని విమర్శించారు. ఇది అతని రాజకీయ క్రెడిట్ కోసం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గత టిడిపి పాలన, ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై విచారణ జరిపితే ఎవరి పాలనలో నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగాయే తెలుస్తోందన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి ఆరోపణలు నిరూపిస్తే తన జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి రాజకీయ ఉపన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. అంతే కాకుండా వేంపల్లె మండల పరిధిలో గత 14 ఏళ్ల టిడిపి పాలన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 5 ఏళ్ల పాలన, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్ల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.



## తెదెపాతోనే రాష్ట్రం అభివృద్ధి -టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి



**కలికిరి మేజర్ న్యూస్ :** టిడిపి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మర్రికుంటపల్లి పంచాయతీ పాత హరిజనవాడలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని, ప్రజల సంక్షేమం కొరకు ఆరు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందే దానికి ఆస్కారం ఉంటుందని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు పేరిట రాష్ట్రానికి, ప్రజలకు తీవ్ర మోసం చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం మర్రి కుంట పల్లి సర్పంచ్ రెడ్డి రామ్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిష్యత్ తెలుగుదేశం పార్టీదే : టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**- వైకాపా నుంచి టిడిపిలోకి చేరిన పలు కుటుంబాలు**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, భవిష్యత్ తెలుగుదేశం పార్టీదేనని పులివెందుల టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో పలు కుటుంబాలు వైకాపా నుంచి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా బిటెక్ రవి వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ వైకాపా ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందుతున్నారని, పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే టిడిపి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. అలాగే మాజీ సిఎం చంద్రబాబు పరిపాలనపై నమ్మకం, ఇంఛార్జి బిటెక్ రవి వద్ద పని చేయడం సంతోషదగ విషయమని, టిడిపిలోకి చేరిన కుటుంబాలు తెలిపాయి. తమ గ్రామంలో వైకాపా కంటే టిడిపికి అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని, నియోజకవర్గ పరంగా బిటెక్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని వారు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, తాళ్లపల్లి గ్రామ నేతలు రామపుల్లారెడ్డి, రాజేష్, మైకల్, మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి, బోరుగంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బరాయుడు, స్వామినాథరెడ్డి, జగన్నాథరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, ఎస్పీ జయచంద్రారెడ్డి, రామగంగిరెడ్డి, మల్లికార్జున తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల సమ్మెతో పట్టణంలో లోపించిన శుభ్రత

**- అంటురోగాల బారిన పడుతున్న ప్రజలు - ఆర్డీఓకు బీజేపి నాయకుల వినతి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న దృష్ట్యా కార్మికుల సమస్యలను సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరింపజేసి,అంటురోగాలు,విషజ్వరాల ప్రజలను కాపాడాలని బిజెపి నాయకులు జాతిపిత విగ్రహనికి మరియు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.సోమవారం బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణ పారిశుధ్య సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ చలికాలం కావడం వర్షాలు సైతం కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలో ఎక్కడ చూసినా జలుబు,విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు.మదనపల్లె మునిసిపాలిటీ పరిధిలో సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులందరూ వెంటనే విధులలో చేరేలాగ తగు చర్యలు తీసుకొని పుర ప్రజలను అంటు రోగాల నుండి,విషజ్వరాల నుండి కాపాడాలని కోరారు.అనంతరం బిజెపి మదనపల్లె పట్టణ బర్నేపల్లి రవికుమార్ మాట్లాడుతూ పారిశుద్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజా రోగ్యాన్ని కాపాడడానికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు.అంతేకాకుండా మారిన వాతావరణ పరిస్థితుల్లో రోగాలు ప్రబలకుండా వెంటనే జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవడంతోపాటు కార్మికులు సమస్యలను పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం యాదవ్,మదనపల్లి అసెంబ్లీ కో-కన్వీనర్ మధు,బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ అజంతుల్లా ఖాన్,క్రిష్ణయ్య వర్మ,పూల నాగరాజు మరియు క్యాకర్తలు పాల్గొన్నారు.

## సుగవాసి సుబ్రహ్మణ్యంని ఘనంగా సన్మానించిన డాక్టర్ ఎన్.సేతు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం మదనపల్లె పట్టణంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు.ఇందులో భాగంగా సోసైటీ కాలనీలో విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.సోమవారం అయన పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు పలువురు వ్యక్తులను కలుసుకోవడం జరిగింది.ఇందులో భాగంగా అయన డాక్టర్ ఎన్.సేతును తమ పార్టీ నాయకులతో కలసి విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యంను డాక్టర్ ఎన్.సేతు సాదరంగా ఆహ్వానిస్తూ శాలువా గజమాలతో సన్మానించారు.అలాగే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.కొంత సమయం డాక్టర్ ఎన్.సేతుతో మాట్లాడిన అనంతరం అయన మరో కార్యక్రమానికి వెళ్లారు.రానున్న ఎన్నికలు నేపథ్యంలో రాజంపేట టిడిపి ఎంపీ అభ్యర్థిగా విజయావకాశాలు మెరుగు పరచుకోవడానికి,మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం మదనపల్లెలో వివిధ విద్యాసంస్థల అధినేతలను,టిడిపి నేతలను ఆయన కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రోజా రాణి,సీడ్ మల్లికార్జున్ నాయుడు,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు భర్తీ

**- వైకాపా పాలనలో యువత భవిష్యత్తు అంధకారం**

**- తెదేపా నియోజకవర్గం ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువత భవిష్యత్తుని వైకాపా సర్కార్ అంధకారంలోకి నెట్టివేసిందని మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆరోపించారు.సోమవారం అన్నమయ్య సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో రైతుల ఆత్మహత్యలలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఆరోపించారు.వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలందరు సంక్షేమంలోకి కాకుండా సంక్షోభంలోకి వెళ్లిపోయారని,రాష్ట్ర యువత భవిష్యత్తు చీకట్లోకి వెళ్లిపోయిందని విమర్శించారు.నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని,బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని స్పష్టం చేశారు.ఇప్పటికే అధికార పార్టీ విశ్వాసం కోల్పోయిందని,వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి కత్తి లక్ష్మన్న,మీడియా కో-ఆర్డినేటర్ యర్రబెల్లి వెంకటరమణా రెడ్డి,పురుషోత్తం,మేకల రెడ్డి శేఖర్,చల్లా శ్రీనివాసులు,దొరస్వామి నాయుడు,పసుపులేటి శ్రీనివాసులు,వేల్పుల వెంకటేష్,గురుమూర్తి,మల్లెం ప్రకాష్ నాయుడు,సికిందర్,తదితరులు పాల్గొన్నారు.




## చేతివృత్తులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ

**- దరఖాస్తులు స్వీకరించిన సర్పంచ్..**

**వల్లూరు మేజర్ న్యూస్:**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద చేతి వృత్తుల దారులకు నైపుణ్యంతో శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన పనిముట్లను అందిస్తారని మండల కేంద్రమైన వల్లూరు గ్రామ పంచాయతి సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి , మండల నాయకులు అమర్నాథ్ రెడ్డిలు తెలిపారు. సోమవారం గ్రామపంచాయతి కార్యాలయంలో చేతివృత్తుల దారులనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలన అనంతరం ఎంపికైన వారికి నైపుణ్యంతో కూడిన శిక్షణ 15 రోజుల వరకు ఉంటుందన్నారు. ఈ శిక్షణలో ఎంపికైన లబ్ధిదారులకు రోజుకు రూ 500 ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే రూ 15 వేల వరకు చేతి వృత్తుల దారులకు అవసరమైన పనిముట్లు అందిస్తారన్నారు అంతేకాకుండా తీసుకున్న శిక్షణ ద్వారా మెరుగైన ఉపాధిని పొందేందుకు బ్యాంకు నుంచి కూడా రెండు లక్షల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు అందులో వడ్డీ ఎనిమిది శాతం కాగా తీసుకున్న రుణం సక్రమంగా చెల్లిస్తే ప్రభుత్వం తిరిగి నాలుగు శాతం వడ్డీని తిరిగి ఇస్తారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామమూర్తి, నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

